నవభూమి
www.navabhoomi.in
6 విజయవాడ
గురువారం
24,ఏప్రిల్ 2025

# లారీ ఢీకొని వైఎస్ విగ్రహం ధ్వంసం

**అరసవల్లి-నవభూమి:** రూరల్ మండలం బైరి జంక్షన్ వద్ద దివంగత సీఎం వైఎస్ రాజశేఖ రరెడ్డి విగ్రహం ఈనెల 20న లారీ ఢీకొని ధ్వంసమైనట్లు శ్రీకా కుళం డీఎస్పీ సీహెచ్ వివేకానంద తెలిపారు. మంగళవారం శ్రీకాకుళం ఒకటో పట్టణ సీఐ పైడపు నాయుడు, రూరల్ ఎస్ఐ రాము కలిసి విలేకరులతో మాట్లాడారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. నరసన్నపేట నుంచి లారీ గంగమ్మ రైసు మిల్లుకు 20వ తేదీ సాయంత్రం బయలుదేరింది. బ్పైరి జంక్షన్ వద్ద మలుపు తిరుగుతుండగా లారీ వెనుక భాగం తగిలి జంక్షన్ వద్ద ఉన్న వైఎస్ విగ్రహం ధ్వంసమైంది. ఈ విష యాన్ని గుర్తించిన లారీ డ్రైవర్ మిల్లు యజమానికి తెలిపాడు. వెంటనే లారీ ఓనర్‌కు కూడా మిల్లు యజమాని విషమయ్యై సమాచారం ఇచ్చాడు. ధ్వంసమైన విగ్రహాన్ని అదే చోట ఏర్పాటుకు ఆ ఇద్దరు నిర్ణయించారు. అయితే గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు అసిరినాయుడు ఎవరో విగ్రహం పడగొట్టారని ఫిర్యాదు చేశారన్నారు. పూర్తి వివరాలు తెలుసు కోకుండా ఫిర్యాదులు చేస్తే వర్గాల మధ్య విభేదాలు తలెత్తే అవకాశముందని, ఎవరూ అలా తప్పుగా ఫిర్యాదు చేయవద్దని కోరారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్‌గా మారిందని, ఎవరైనా తప్పుడు సమాచారం పెడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందులో ఎటువంటి రాజకీయ కోణం, దురుద్దేశాలు లేవన్నారు.



# గోపన్నపాలెం ప్రభుత్వ హైస్కూల్లో విద్యార్థుల ప్రతిభ










**దెందులూరు ఏప్రిల్ 23 నవభూమి** :దెందులూరు మండలం గోపన్నపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల హైస్కూల్లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారని గోపన్నపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం మరియు మనోహర్ తెలిపారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో గోపన్న పాలెం గ్రామానికి చెందిన తేజశ్రీ 600 మార్కులకు 559 మార్కులు సాధించి మొదటి స్థానం. గోపన్న పాలెం గ్రామానికి చెందిన పి హేమంత్ 600 మార్కులకు 520 మార్కులు సాధించే రెండవ స్థానం. సిహెచ్ దుర్గ భవాని 600 మార్కులకు 498 మార్కులు సాధించి మూడో స్థానం సాధించారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో సైతం మంచి క్రమశిక్షణ నాణ్యమైన విద్య నాణ్యమైన పోషకాహారం క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నామని గోపన్నపాలెం ప్రభుత్వ హై స్కూల్ హెచ్ఎం మనోహర్ తెలుగు ఉపాధ్యాయుడు ఎం శ్రీనివాసరావు. ఉపాధ్యాయులు తెలిపారు.

# సానిగూడెం నిత్య సహాయ మాత దేవాలయ వార్షికోత్సవ వేడుకలు

**పొరుగు వారికి సహాయం చేస్తూ మంచి మార్గంలో జీవనం కొనసాగించాలి**

**ఏలూరుపీఠం వికార జనరల్ ఫాదర్ పి బాల**



**దెందులూరు ఏప్రిల్ 23 నవభూమి** :ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి పొరుగు వారికి సహాయం చేస్తూ సేవా, దయాగుణం, కలిగి మంచి మార్గంలో ఆదర్శవంతమైన జీవనం కొనసాగించాలని ప్రముఖ దైవజనులు ఏలూరు ఆర్సియం పీఠం విచారణ వికార జనరల్ ఫాదర్ పి బాల అన్నారు. బుధవారం దెందులూరు మండలం సానిగూడెం గ్రామంలోని నిత్య సహాయ మాత దేవాలయం వార్షికోత్సవ వేడుకలు సానిగూడెం స్థానిక విచారణ కర్త రెవరెండ్ ఫాదర్ జోష్ పాల్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏలూరు పీఠం వికార జనరల్ ఫాదర్ బాల, నాగుల దేవునిపాడు విచారణ గురువు ఇంటి జేవియర్ పాల్గొని ప్రత్యేక దివ్య పూజా బలి అర్పించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. అనంతరం రెవ అండ్ ఫాదర్ జోస్ పాల్. పలువురు పాధర్లు సంఘస్తులు గ్రామస్తులు ఆధ్వర్యంలో సాని గూడెం నిత్య సహాయమాత వారి తేరు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో ప్రేమ విందు నిర్వహించారు.

# పాసైన ఫెయిల్ అయిన విద్యార్థులు ధైర్యంగా ఉండండి

**కొల్లేరు సంక్షేమ సమితి చైర్ పర్సన్ ముంగర ఉమాదేవి**



**దెందులూరు ఏప్రిల్ 23 నవభూమి** :పదో తరగతి పరీక్షలు గాని మరే పరీక్షల్లోనైనా మార్పులు తక్కువ వచ్చాయని లేదా జిల్లా ఫస్ట్ రాలేదని ఏ విద్యార్థి ఏ విద్యార్థిని ఎలాంటి ఆందోళన చెందవద్దని విద్యార్థులు తల్లిదండ్రుల సైతం తక్కువ మార్కులు వచ్చాయని మీ పిల్లలను ఏమి అనవద్దని దెందులూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు. కొల్లేటి ఆడపడుచు పైడిచింతపడు గ్రామానికి చెందిన మహిళ సీనియర్ నాయకురాలు, కొల్లేరు సంక్షేమ సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవి అన్నారు. బుధవారం 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ఫలితాలు వెలువడి నేపథ్యంలో తక్కువ మార్కులు వచ్చాయని విద్యార్థి విద్యార్థులు ఆందోళన చెందవద్దని ఎలాంటి అగత్యాలకు పాల్పడవద్దని తక్కువ మార్కులు వచ్చిన అంత మాత్రాన జీవితం ఆగిపోదని ప్రతి మనిషికి ఒక్కొక్క రంగంలో ప్రాబణ్యం ఉంటుందని ఆ రంగంలో వారిని సరిగా గుర్తించి వారికి ఇష్టమైన రంగంలో వారు వెళ్లే విధంగా తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలి గాని మార్కులు తక్కువ వచ్చాయని విద్యార్థుల బాధ పెట్టవద్దని ముంగర ఉమాదేవి తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

# వీరయ్య చౌదరి హత్యను ఖండించిన వేగేశన

**బాపట్ల – నవభూమి** :సంతనూతలపాడు నియోజకవర్గం టీడీపీ నేత,పార్టీ అధికార ప్రతినిధి,నాకు అత్యంత అప్తుడు,పార్టీకి ఎంతో విధేయుడైన వీరయ్య చౌదరి హత్య వార్త నన్ను తీవ్రంగా కలిచి వేసింది. ఒంగోలులోని తన కార్యాలయంలో వీరయ్య చౌదరిని దుండగులు అత్యంత కిరాతకంగా నరికి చంపడం హేయమైన చర్య.. ఈ దారుణ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాను.వీరయ్య చౌదరి మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు. వారి ఆత్మకు శాంతి కలగాలని బాధాతప్త హృదయంతో ప్రార్థిస్తున్నాను. ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి నా ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నాను. వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అడ్డగా ఉంటుంది.

## ప్రజల ఇచ్చిన అర్జీలకు

# తక్షణ పరిష్కారం చూపండి

◆ గతంలో ఇచ్చిన అర్జీలకు పరిష్కారం ఏది ? ◆ వచ్చే గ్రీవెన్స్ నాటికి ఏ అర్జీ పెండింగ్ ఉండకూడదు
◆ ప్రజలకు సేవ చేసే అదృష్టం మనకు దేవుడిచ్చిన అదృష్టం ◆ కలిసి కట్టుగా ప్రజలకు జవాబుదారీగా పనిచేద్దాం





**అనంత పురం ఏప్రిల్ 23 నవభూమి** :ప్రజలు ఇచ్చిన అర్జీలకు తక్షణ పరిష్కారం చూపాలని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు సూచించారు. ఓడి చెరువు మండల కేంద్రంలోని ఐటిఐ లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమానికి ఎమ్మెల్యే తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అర్జీలకు తక్షణ పరిష్కారం చూపాలని అధికార యంత్రాంగానికి సూచించారు. గత గ్రీవెన్స్ లో ప్రజలు ఇచ్చిన అర్జీలకు ఎలాంటి పరిష్కారం చూపారో వాటిని వెల్లడించాలని ఆయా మండలాల వారిగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. గత అర్జీలకు పరిష్కారం చూపకుండా తిరిగి అదే సమస్యపై అర్జీలు తీసుకోవడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. ఇకపై ప్రతి గ్రీవెన్స్ లో వచ్చే ప్రజా సమస్యల ను వచ్చే గ్రీవెన్స్ నాటికి పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అలా చూపని అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. భూ సమస్యలపై మధ్య మార్గంగా ఇరు వర్గాలను కూర్చోబెట్టుకొని రికార్డు ప్రకారం వాటి పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే అధికారులకు తెలిపారు. గ్రామంలో ఎక్కడ త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని కోరారు. త్రాగునీటి కి ఇబ్బందులు ఉన్న చోట ట్యాంకర్లు ద్వారా ప్రజలకు నీటి సరఫరా చేయాలని సూచించారు. గ్రామాల్లో సిసి రోడ్లు , డ్రైనేజీ ,లైట్లు, ఉపాధి హామీ పనులు ఎక్కువగా చూపించాలని సూచించారు. ఇళ్ల స్థలాల సమస్యలపైన, పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లించాలని అధికారులకు సూచించారు. రెవిన్యూ, త్రాగునీరు ,ఇళ్ల స్థలాలు, ఇండ్లు ,పింఛన్లు , ఉపాధి పనులు, పాత పెండింగ్ పనులకు బిల్లులు మంజూరు చేయాలని పలువురు కోరారు. ఓడి చెరువు నుంచి బాబాసపల్లికి వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉందని వాటిని రోడ్డు విస్తరణ పనులు చేపట్టి న్యాయం చేయాలని ఆ గ్రామస్తులు ఎమ్మెల్యేని కోరారు. మామిళ్ళకుంట్లపల్లి నుంచి ఓడి చెరువుకు గతంలో ఉన్న పూర్వ దారిని వెడల్పు చేసే విధంగా అధికారులు సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేసి రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరారు. ఓడి మండల కేంద్రంలో పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ,బిజెపి జనసేన నాయకులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని కోరారు. పేదలకు నీళ్ల పట్టాలు నూతన ఎన్టీఆర్ గృహాలు నూతన పింఛన్లు రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు కార్యక్రమానికి అమడ గూరు ,ఓడి చెరువు ,నల్లమాడ మండలాల నుంచి వందలాదిమంది ప్రజలు తరలివచ్చారు. భూ సమస్యలు, త్రాగునీటి ఎద్దడి, రోడ్లు, ఉపాధి కల్పించాలని ప్రజల నుంచి సుమారు 238 అర్జీలను ఎమ్మెల్యే ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్డీఓ సువర్ణ స్వీకరించారు . ఈ కార్యక్రమంలో మూడు మండలాల తహసిల్దార్లు ఎంపీడీవోలు ఆర్డబ్ల్యూఎస్ పంచాయతీరాజ్ ,ఆర్ అండ్ బి ,ఇరిగేషన్ , ద్వామా ,డి ఆర్ డి ఏ, అగ్రికల్చర్ ,హార్టికల్చర్ , ఐసిడిఎస్, రెవిన్యూ ,పోలీస్ తదితర శాఖ అధికారులు ,స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు కన్వీనర్లు జయచంద్ర,గోపాల్ రెడ్డి, మైలే శివశంకర్ ,రాష్ట్ర డైరెక్టర్ కాలే నాయక్, మాజీ జెడ్పీటీసీ లు పిట్టా ఓబుల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు సాగునీటి సంఘం అధ్యక్షులు బొడ్డు జయన్న ,తుమ్మల మహబూబ్ బాషా,జాకీర్ ,రామాంజీ ,జనసేన కన్వీనర్లు మేకల ఈశ్వర్ , బీజీపీ వీరాంజి , కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు ,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం

◆ రైతు కళ్లల్లో ఆనందం చూడాలన్నదే సిఎం చంద్రబాబు ఆశయం ◆ రైతులకు 30 వ్యవసాయ ట్రాన్స్ ఫార్మర్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే





**అనంతపురం ఏప్రిల్ 24 నవభూమి** :ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతుల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. ఓడి చెరువు మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ల పంపిణీ కార్యక్రమం లో మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు ఎమ్మెల్యే కలిసింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతు ల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమని తెలిపారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన వ్యవసాయ సర్వీసులు పెండింగ్లో లేకుండా త్వరగా రైతులకు మంజూరు చేసేలా ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చిన 10 మాసాల్లోనే నియోజకవర్గానికి సుమారు 150 ట్రాన్స్ఫార్మర్లను రైతులకు అందజేశామని గుర్తు చేశారు. ఓడి చెరువు అమడుగురు నల్లమాడ మండలాలకు సంబంధించిన రైతులకు సుమారు 30 ట్రాన్స్ఫార్మర్లను ఈరోజు అందించినట్లు తెలిపారు రైతులు వ్యవసాయ కనెక్షన్ కు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ట్రాన్స్ఫార్మర్లు అందజేస్తామని తెలిపారు భవిష్యత్తులో మన నియోజకవర్గానికి అదనంగా మరో 200 ట్రాన్స్ఫార్మర్లు కావాలని ప్రభుత్వానికి ప్రతిభాగంలో పంపినట్లు తెలిపారు అవి కూడా త్వరలో మంజరూ అవుతాయని తెలిపారు రైతులకు కావలసిన వ్యవసాయ సర్వీసులు పరికరాలు సకాలంలో అందే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రైతులు అప్పుల పాలయ్యారని గుర్తు చేశారు. కనీసం రైతులకు ప్రభుత్వం నుంచి వ్యవసాయ పరికరాలు విద్యుత్ పరికరాలు కూడా అందించలేకపోయారని పేర్కొన్నారు. రైతులకు మేలు చేసే ప్రభుత్వాన్ని గుర్తుపెట్టుకోవాలని మాజీ మంత్రి సూచించారు. అనంతరం రైతులకు 30 ట్రాన్స్ఫార్మర్లను ఎమ్మెల్యే మాజీ మంత్రి చేతులమీదుగా పంపిణీ చేశారు. అనంతరం వేమారెడ్డి పల్లి, ఏం, కొత్తపల్లి , ఇనగలూరు పంచాయతీలోని లే అవుట్ ఇంటి స్థలాల రెవెన్యూ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ,మాజీ మంత్రి, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు ఏడీఏ ఓబులేసు ఏఈ చంద్రనాయక్ ,మండల కన్వీనర్లు జయచంద్ర గోపాల్ రెడ్డి శివశంకర్ మాజీ జెడ్పిటిసిలు పిట్టా ఓబుల్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ కాలె నాయక్ ,జయాన్న ,మహబూబ్ బాషా, ఓబుల్ రెడ్డి, నిజం , అంజినప్ప, జాకీర్ , కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు కుటుంబాలను పేదరికం నుంచి

# బయటకి తెచ్చేలా మార్గదర్శికాలు



**బాపట్ల – నవభూమి** : బంగారు కుటుంబాలను పేదరికం నుంచి బయటకి తెచ్చేలా మార్గదర్శిలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పి4 అమలు తీరుపై జిల్లా, మండల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. నిరుపేదలకు జీవనోపాధి కల్పించడం, వారి భవిష్యత్తు అభివృద్ధిపై ప్రణాళికతో అవగాహన కల్పించడం చాలా ముఖ్యమని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో 62,291 బంగారు కుటుంబాలు ఉన్నాయన్నారు. ఆ కుటుంబాలన్ని పేదరికం నుంచి బయటకు రావడానికి చేయూతనందించాలన్నారు. పి4 విధి విధానాలు అమలు కొరకు జిల్లా, మండల, గ్రామస్థాయిలో కమిటీలు నియమిస్తామన్నారు. ఆర్థిక, సామాజిక రంగాలలో పేద కుటుంబాలు ఎదగడమే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య లక్ష్యమన్నారు. ఒక్కొక్క మండలంలో సుమారు 500 బంగారు కుటుంబాలు ఉండగా, ఆ కుటుంబాల్లోని యువతకు నైపుణ్యాల అభివృద్ధిపై అవగాహన కల్పించాలన్నారు. బంగారు కుటుంబాలను ఇప్పటికే ఎంపిక చేసుకున్న మార్గదర్శిలకు ఎలా ఆ కుటుంబాలకు సహకరించాలో అవగాహన కల్పించాలన్నారు. ఎలా ఎంపిక చేసుకోవాలి, ఎలా సహకరించాలి అనే అంశాలపై మార్గదర్శి కుటుంబాల వారికి అవగాహన కల్పించాలన్నారు. వీటిపై గ్రామస్థాయి అధికారులు ప్రభుత్వ ఉద్యోగులకు ఓరియంటేషన్ నిర్వహించాలన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల నగదు పక్కదారి పడితే బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెంకట మురళి హెచ్చరించారు. పింఛన్ నగదు పంపిణీ ప్రక్రియ ముగిసిన తక్షణమే మిగిలిన నగదును ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉందన్నారు. సంతమాగులూరు మండలంలో రూ.6.41 లక్షలు పింఛన్ నగదు ఎందుకు చెల్లించలేదని నిలదీశారు. అలాగే బాపట్ల, బల్లికురవ, మార్టూరు, వేటపాలెం, నిజాంపట్నం మండలాలలోను నగదు పక్కదారి పడితే బాధ్యులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని సంబంధిత అధికారులను ఆదేశించారు. తక్షణమే బాధ్యులను సస్పెండ్ చేయాలని, వారిపై కేసు పెట్టి ఎఫ్ఐఆర్ నమోదుతో చార్జ్ షీట్ పంపాలని తెలిపారు. తక్షణమే సంబంధిత మండలాల నుంచి నివేదిక పంపాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, సిపిఓ కె శ్రీనివాసరావు, డి ఆర్ డి ఎఫ్ సి డి శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎండిఓ లు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులపైన ప్రత్యేక శ్రద్ధ చూపించాలి:ఎంఇఓ



**దెందులూరు నవభూమి** :మండల విద్యాశాఖ అధికారి యం.జే .ఇందిరా ప్రసాద్ స్థానిక భవిత కేంద్రం నందు బుధవారం నిర్వహించిన ఫిజియోథెరపీ కార్యక్రమంను తనిఖీ చేశారు.మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన పది మంది ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కు ఫిజియోథెరపీ వైద్యులు డాక్టర్ వి.అంకారావు వైద్య పరీక్షలు నిర్వహించారు.మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ క్రమం తప్పకుండా విద్యార్థులు ఇంటి వద్ద చేయవలసిన పద్ధతులను వారి తల్లిదండ్రులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి యం.జే .ఇందిర ప్రసాద్ ఐఈఆర్ పి . తేజ రూపిని, ఫిజియోథెరపీ డాక్టర్ వి అంకారావు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మండలంలోని పదవ తరగతి పరీక్షల్లో గోపన్నపాలెం హైస్కూల్ విద్యార్థిని తేజస్వి మండల ఫస్ట్



**దెందులూరు ఏప్రిల్ 23 నవభూమి** :పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో దెందులూరు మండలం మొత్తం మీద కె తేజస్వి పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మొదటి స్థానం సాధించింది. దెందులూరు మండలం గోపన్నపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న కే తేజస్వి అత్యంత ప్రతిభ కనబరిచి 600 మార్కులకు 559 మార్కులు సాధించింది. రెండవ స్థానం మే దినరావు.పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న చల్లారి రమ్యశ్రీ 600 మార్కులకు 557 మార్కులు సాధించి మండలంలో రెండో స్థానం సాధించింది. కొవ్వలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జే లోహిత్ 556 ఆరు మార్కులు సాధించి మండలంలో మూడో స్థానంలో నిలిచారు ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన ఈ విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్ అన్నమాలు అభినందించారు వారితో పాటు ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

# ఉగ్రదాడులతో దేశ సమైక్యతను దెబ్బతీయలేరు

**ఉగ్రదాడులకు ఎన్డీఏ ప్రభుత్వం ధీటైన జవాబిస్తుంది**


**పహల్గామ్ ఘటన ఎంతో బాధించిందన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**



**అనంతపురం ఏప్రిల్ 23 నవభూమి** :తమ దాడులతో భారతదేశంలో సమైక్యతను దెబ్బతీయాలన్న ఉగ్రవాదుల క్రూరమైన ఆలోచనలు ఇక్కడ చెల్లవని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని బైసారన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిని ఎన్డీఏ ప్రభుత్వం ఉపేక్షించదని వారు కచ్చితంగా తగిన మూల్యం చెల్లించుకుంటారన్నారు. ఈ ఘటనలో అమాయక ప్రజలు చనిపోవడం చాలా బాధ కల్గించిందన్నారు. వారి కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కశ్మీర్‌లో ఇటీవల రికార్డు స్థాయిలో పర్యాటకుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, శాంతిభద్రతలకు విఘాతం కలిగించి ఆ ప్రాంతాన్ని అస్థిరపరిచే కుట్రలు పన్నుతున్నారని అన్నారు. అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా శాంతి విద్రోహ శక్తులు తమ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్నాయని ఇలాంటి వాటిని ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా లు ఉపేక్షించరన్నారు. ఉగ్రవాద శక్తులను కూకటి వేళ్లతో పెకిలించేందుకు భారత ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో మా ప్రభుత్వం ఎప్పటికీ మద్దతుగా నిలుస్తుందన్నారు. పహల్గామ్ ఘటనలో చనిపోయిన వారి ఆత్మలకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు విడుదలకు కృషి

**చేసినందున మాదిగ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవికి ధన్యవాదాలుతెలిపిన దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్**



**దెందులూరు ఏప్రిల్ 23 నవభూమి** :ఏలూరు జిల్లా ఏలూరు నగరంలోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం కు విచ్చేసిన మాదిగ కార్పోరేషన్ చైర్మన్ గౌరవ శ్రీ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి గారిని దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ మరియు దళిత సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ కాకర్లమూడి వెంకటరావు నల్లజర్ల మండల చర్మకారుల సంఘ అధ్యక్షులు దొండపాటి సువర్ణ రాజు ఏలూరు జిల్లా దళిత సేన కార్యదర్శి పొలిమేర రాజు కలిసి దుస్సాలవతో సత్కరించి పూలబొకే ఇచ్చి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలను మంజూరుకు కృషి చేసినందుకు గాను కృతజ్ఞతలు తెలిపినారు.

## ఆఫ్‌లైన్ లేఅవుట్‌లకు మోక్షం



**పాతపట్నం-నవభూమి** :విధానంలో అనుమతులు తీసుకున్న లే%-%అవుట్‌ల్లో పనులు పూర్తి చేయని వాటిని తిరిగి పునరుద్ధరించుకోవడానికి రియ ల్టర్లకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. దీనివల్ల పుర పాలక, కార్పొరేషన్లకు ఆదాయం సమకూరనుంది. 2018కు ముందు లే%-%అవుట్లు మంజూరు పొందిన రియల్టర్లు అక్కడ లే%-%అవుట్లు వేశాక ఎటువంటి సౌకర్యాలు కల్పించ కుండా కాల పరిమితి ముగిసిన వాటిని మార్కెట్ ఫీజులో 50 శాతం చెల్లించి తాజాగా పునరుద్ధరణకు అర్బన్ డెవ లప్‌మెంట్ అ??థారిటీలకు అవకాశం కల్పించారు. జాప్యం జరిగిన సంవత్సరాలకు గడువు పూర్తయిన తర్వాత కాలాన్ని పరిగణనలోకి తీసుకుని ఆలస్యపు ఫీజు వసూలు చేసి వాటికి అనుమతిలిస్తారు. ప్రస్తుత కరెంట్ గెజిట్ రేట్స్ వసూళ్లు చేస్తారు. రియల్టర్లు నుంచి వచ్చిన విజ్ఞప్తులతో పాటు టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్ ప్రతిపాదించిన అంశాలను, చేయాల్సిన లే%-%అవుట్లపై పురపాలకశాఖ ద్వారా ప్రభుత్వానికి నివేదించగా, ఈ ప్రక్రియకు గ్రీన్ సిగ్నల్ లభించింది. గతంలో వైసీపీ ప్రభుత్వం లే%-%అవుట్ల వ్యవహారంలో భారీ ఫీజులు వసూళ్లకు పాల్పడడం, భూ మార్పిడి ఫీజును 3 శాతం నుంచి 5 శాతం వసూలు చేయడం వల్ల రియల్టర్లు ఆశలు వదిలేసుకున్నారు. ప్రభుత్వం తాజాగా ఇచ్చిన రీవ్యాలిడేషన్ ప్రక్రియతో పాత రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు కొంత ఊరట లభించినట్లే. జిల్లా కేంద్రమైన ఏలూరు విషయా నికి వస్తే ఏడు గ్రామ పంచాయతీలు విలీనం కావడంతో.. అక్కడ నిలిచిన లే%-%అవుట్లపై ఆదా యం సమకూరనుంది. కొత్తగా చింతలపూడి, జంగారెడ్డిగూడెంలకు ఆదాయం సమకూ ర నుంది. నూజివీడు కాస్తోకూస్తో ఆదాయం లభించనుంది. ఇక్కడ మామిడి పొలా లను నరికేసి లేఅవుట్లను వేశారు.

## సద్గురు దత్తాత్రేయఆరాధన మహోత్సవంలో పాల్గొన్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ




**అనంతపురం ఏప్రిల్ 23 నవభూమి** :అనంతపురం జిల్లా నార్పల మండలం, బీ పప్పూరు గ్రామం శ్రీ శ్రీ సద్గురు దత్తాత్రేయ స్వామి ఆరాధన మహోత్సవంలో ముఖ్యఅతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ గ్రామ పెద్దలు ప్రజలతో కలిసి ఆలయ మర్యాదలతో స్వామివారి దర్శనం చేసుకున్నారు. అనంతరం ప్రజలకు భోజనాన్ని ఎంపీ వడ్డించారు. ప్రజలందరూ గ్రామంలో కలసికట్టుగా అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవాలని తెలియజేశారు. గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో కార్యకర్తలు, నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆల%శీ% నర్సా నాయుడు ,వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఈశ్వర్ , రైల్వే కమిటీ మెంబర్ శివప్రసాద్ ప్రభుత్వ హాస్పిటల్ కమిటీ మెంబర్ నరసింహులు గురువులు నారాయణస్వామి ఈశ్వరయ్య సత్యనారాయణ సరే సుధాకర్ తిరుపతయ్య సంజీవరెడ్డి , నరసన్న చుట్టుపక్కల గ్రామాల నాయకులు కార్యకర్తలుప్రజలు పాల్గొన్నారు.

## చల్ల చింతలపూడిలో రక్షణ సువార్త ఉజ్జీవ మహాసభలు

### ప్రముఖ దైవజనులు పాస్టర్ సరిపల్లి సుధాకర్ బాబు





**దెందులూరు ఏప్రిల్ 23 నవభూమి** :పొరుగు వారిని ప్రేమిస్తూ ఆధ్యాత్మిక చింతన కలిగి సేవా దయ కరుణతో దేవునికి ఇష్టమైన రీతిలో పొరుగువాని సొమ్మును ఆశించక మంచి మార్గంలో ఏసుక్రీస్తుకి ఇష్టమైన జీవితాన్ని గడుపుతూ ప్రతి ఒక్కరు జీవనం కొనసాగించాలని ప్రముఖ దైవజనులు పాస్టర్ సిరిపల్లి సుధాకర్ రావు అన్నారు. దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామంలోని గౌడ వీధిలో ఉన్న క్రీస్తు సువార్త సహవాసము ప్రార్ధన మందిరం ఆధ్వర్యంలో రక్షణ సువార్త ఉజ్జీవ సభలు సంఘస్తులు ఆధ్వర్యంలో నిర్వహించారు. రక్షణ సువార్త ఉజ్జీవ సభలకు ముఖ్యఅతిథిగా దైవజనులు రాజమండ్రి కి చెందిన పాస్టర్ రవితేజ డేవిడ్, విజయవాడకు చెందిన పాస్టర్ ప్రభుతేజ లు ఈ ప్రార్ధనలో పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ ఆత్మీయ ఆరాధన కార్యక్రమంలో యువ పాస్టర్లు సిరిపల్లి సుజి రాజ్ పాల్, యువ పాస్టర్లు సరిపల్లి సునీల్ మరియు పలువురు యువ పాస్టర్లు ప్రత్యేక ప్రార్ధనలు చేసి వాక్యాన్ని అందించారు. క్రైస్తవులు ఏ విధంగా జీవనం కొనసాగించాలి. వారి యొక్క జీవన విధానం ఏ విధంగా ఉండాలి దేవుని యందు భయభక్తులతో సంఘాన్ని బలపరుస్తూ ఏ విధంగా వెళ్లాలని దానిపై పాస్టర్ సుధాకర్ రావు వివరించారు. ఈ రక్షణ సువార్త ఉద్యమ సభల్లో క్రైస్తవులు సంఘస్తులు పాస్టర్లు చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పివికెకే ఐటీలో ఘనంగా అంతర్జాతీయ ఆంగ్లభాషా దినోత్సవం

**అనంతపురం ఏప్రిల్ 23 నవభూమి** :స్థానిక పీవీకేకే ఐటి అనంతపురం, హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగం, విద్యార్థుల కార్యాచరణ విభాగంతో కలిసి అంతర్జాతీయ ఇంగ్లీష్ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి అబ్రాడ్ ఫోకస్ ఓవర్సీస్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ అపర్ణ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ “ఇంగ్లీష్ భాష కేవలం ఒక కమ్యూనికేషన్ టూల్ మాత్రమే కాదు. ఇది మీ కెరీర్‌కు వేదిక, ప్రపంచాన్ని అనుసంధానించే సాధనం. స్వీయాభివృద్ధికి, మంచి ఉద్యోగ అవకాశాలకు, అంతర్జాతీయ వేదికలపై మీ ప్రతిభను చాటేందుకు ఈ భాష కీలక పాత్ర పోషిస్తుంది. ఇంగ్లీష్‌ను అభ్యసించండి, అభివృద్ధి చెందండి” అని ప్రేరణాత్మకంగా సూచించారు. కళాశాల చైర్మన్ డా. పల్లె కిషోర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఇంగ్లీష్ విభాగానికి, అధ్యాపకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.”ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థులలో భాషపై ఆసక్తిని పెంపొందించడమే కాకుండా, వారిలో నూతన ఆలోచనలకు ప్రేరణనిస్తాయి,” అని అన్నారు. కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డా. బి. రమేష్ బాబు ప్రేరణాత్మక సందేశంతో ప్రారంభించగా, హ్యూమానిటీస్ విభాగాధిపతులు డా. కె. కిరణ్ కుమార్ రావు, డా. టీ. నరసప్ప గారు మరియు ఇంగ్లీష్ ఫ్యాకల్టీ సభ్యులు శ్రీ కె. నరేశ్, శ్రీ ఆనంద్ డాంపెల్లా, శ్రీ ముజీబ్, డా. పవని, శ్రీ ఆస్ఫాక్, వాహీదా పరివీన్ సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.



## పిరికిపంద చర్య.. దేశం మౌనంగా ఉండదు!

- ఉగ్రదాడిపై భగ్గుమన్న భారతావని- ముక్తకంఠంతో ఖండించిన యావత్ దేశం
- పహల్గాంలో పర్యటకులపై ఉగ్రదాడిని ఖండించిన జనసేన నాయకులు..




**బాపట్ల - నవభూమి** :జమ్ముకశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై యావత్ దేశం భగ్గుమంది. పర్యటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఖండిస్తూ 3 రోజులు సంతాప దినంగా ప్రకటించారు... రాజకీయ, సిని, క్రీడా రంగాలకు చెందిన ప్రముఖులు సహా దేశ ప్రజలంతా ముక్తకంఠంతో ఖండించారు. ముష్కరుల దాడికి నిరసనగా గుంటూరు జిల్లా మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం రాత్రి శాంతియుత క్యాండిల్ ర్యాలీని నిర్వహించారు.. ఈ సందర్భంగా ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ జమ్మూ కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పులు పిరికిపంద చర్యగా దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ దాడిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు పర్యాటకులు అమాయకంగా ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకమని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు, వ్యాఖ్యానించారు. బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ మాట్లాడుతూ: “మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీపంలో అమాయక పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడి పిరికిపంద చర్య. సైనిక దుస్తుల్లో వచ్చి కాల్పులు జరపడం అత్యంత హేయం. ఈ దాడిలో మన తెలుగువారు మరణించడం చాలా బాధాకరం. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, బాపట్ల నియోజకవర్గ జనసైనికులు కారుమూరి అంజేనేష్, పసుపులేటి మహేష్, పడమటి ధర్మారావు గౌడ్, కామిశెట్టి సాయిబాబు, సంగీత ఏసోబు, అంకిరెడ్డి అనూష్, దాసరి వినోద్, సాయిన రాంబాబు, గిరిగంటి శ్రీనివాసరావు, తిరుమల శెట్టి సాగర్, దేగల అజయ్, కంచర్లపల్లి నరేంద్ర, దండుప్రోలు కిషోర్, దండుప్రోలు దుర్గాప్రసాద్, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## సాగునీటి కల సాకారం



**శ్రీకాకుళం-నవభూమి** :ఉత్తరాంధ్రలో సాగునీటి భవితవ్యాన్ని మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, సాగునీటి కల సాకారం చేస్తామని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. శ్రీకాకుళం కలెక్టరేట్‌లో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో కలిసి కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సమక్షంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. మంత్రి నిమ్మల మాట్లాడుతూ ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి శివారుభూములకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. నేరడి సైడ్‌వీయర్ వద్ద పేరుకుపోయిన ఇసుక మేటలను తొలగించి ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా హిరమండలం రిజర్వాయర్‌కు నిరంతరాయంగా నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 88వ ప్యాకేజీలో 90 శాతం పనులు పూర్తయినా.. భూసేకరణలో జాప్యం, పరిహారం చెల్లించకపోవడంతో పనులు నిలిచిపోవడంపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులను ఆలస్యం చేస్తున్న ఏజెన్సీలకు తక్షణమే నోటీసులు జారీచేయాలని ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ పనులు నెమ్మదిగా సాగుతుండటంపై మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గొట్టా ఎత్తిపోతల పథకం పూర్తయితే 12 టీఎంసీల నీరు హిరమండలం రిజర్వాయర్‌కు తరలించవచ్చని.. ఇది కీలకమైన ప్రాజెక్టు అని తెలిపారు. గొట్టాబ్యారేజీ ఆప్రాన్ పనుల కోసం రూ.12.81 కోట్ల టెండర్లను వెంటనే పిలవాలని ఆదేశించారు.అధికారులు మాట్లాడుతూ.. ‘రూ. 145కోట్ల విలువైన పనుల్లో రూ.22కోట్ల పనులు పూర్తయ్యాయి. బిల్లులు చెల్లించకపోవడంతో పనులు నిలిచిపోయాయి. వంశధార ఎడమ ప్రధాన కాలువ సామర్థ్యం 2480 క్యూసెక్కులు అయినా, ప్రస్తుతం 1800 క్యూసెక్కుల నీరు మాత్రమే అందుతోంది. 104 కిలోమీటర్ల మేర ఉన్న ఈ కాలువను ఆధునికీకరించాల్సిన అవసరం ఉంద’ని తెలిపారు.వంశధార ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి..‘వంశధార ప్రాజెక్టుకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. ఒడిశాతో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నాం. హిరమండలం రిజర్వాయర్‌ను పూర్తి సామర్థ్యానికి నింపేందుకు చర్యలు తీసుకుంటాం. గొట్టాబ్యారేజీ ఆధునికీకరణ పనులు త్వరలో ప్రారంభిస్తాం. మదన గోపాలసాగరం, మహేంద్ర తనయ ఆఫ్‌షోర్ ప్రాజెక్టులను కూడా పూర్తిచేస్తాం. వంశధార-నాగావళి నదుల అనుసంధాన పనులను వేగవంతం చేస్తాం. జిల్లాలో నేరడి బ్యారేజీ అంశం... అంతరాష్ట్ర జలవివాదాలను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తూనే.. ఎత్తిపోతల పథకాల ద్వారా ప్రాజెక్టులో నీటిని పుష్కలంగా నీటిని నింపే ఏర్పాట్లు చేపడుతున్నామ’ని మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు.షట్టర్ల కుంభకోణంపై చర్చవంశధార కాలువల షట్టర్ల కుంభకోణంపై మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ కోర్టు అనుమతి పొంది వెంటనే షట్టర్లను స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. రేగులపాడు వద్ద ఆఫ్‌షోర్ రిజర్వాయర్ ప్రాజెక్టు ద్వారా మూడు నియోజకవర్గాల్లోని 108 గ్రామాలకు సాగునీరు అందుతుందని.. ఇప్పటివరకు 45 శాతం పనులు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. భూసేకరణ సమస్యల పరిష్కారానికి స్థానికులతో చర్చలు జరుగుతున్నాయని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు వివరించారు.నాగావళి - వంశధార నదుల అనుసంధాన ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ కోరారు. రణస్థలం మండలం పైడిభీమవరం పారిశ్రామిక వాడకు సాగునీటి ప్రాజెక్టుల నుంచి నిరంతరాయంగా నీటి సరఫరా ఉండేలా చొరవ చూపాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు కోరారు. కళింగపట్నం, అంబళ్లవలస ఎత్తిపోతల పథకాల పనులు పూర్తిచేయాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మంత్రిని కోరారు. సమావేశంలో ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, ఇంజనీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు, జలవనరుల శాఖ నార్త్ కోస్ట్ చీఫ్ ఇంజనీర్ రామ్‌గోపాల్, డీఆర్వో వెంకటేశ్వరరావు, జిల్లా జలవనరుల శాఖ ఈఈ పి సుధాకరరావు, వంశధార ప్రాజెక్టు ఎస్‌ఈ తిరుపతిరావు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.


## అమ్మ కడుపు ‘కోత’




**అరసవల్లి-నవభూమి** : జిల్లాలోని కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు ధనర్జానే ధ్యేయంగా సిజేరియన్లు చేస్తున్నాయి. సాధారణ ప్రసవానికి వీలున్నప్పటికీ కాసుల కోసం గర్భిణుల కడుపు కోసేస్తున్నారు. ఉమ్మనీరు తక్కువగా ఉందని, బిడ్డ అడ్డంగా తిరిగిందని, గుండె వేగంగా కొట్టుకొట్టోందని గర్భిణులను, వారి కుటుంబ సభ్యులను భయపెడుతున్నారు. దీంతో వారు శస్త్రచికిత్సకు అంగీకరిస్తున్నారు. కొందరు తల్లిదండ్రులు మాత్రం మంచి ముహూర్తాలు చూసుకుని కోరుండి సిజేరియన్ చేయాలని వైద్యులపై ఒత్తిడి తెస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం లేక చాలామంది గర్భిణులు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా అవసరం లేకపోయినా వారికి ఆపరేషన్లు చేసేస్తున్నారు. మరోపక్క జిల్లాలో ఆడపిల్లల జననాల సంఖ్య తగ్గుతుండడం ఆందోళన కలిగిస్తోంది. స్కానింగ్ సెంటర్లలో ఏమైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.జిల్లాలో ఇదీ పరిస్థితి..జిల్లాలో 2024-2025 ఏడాదికి సంబంధించి ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో 28,993 ప్రసవాలు జరిగాయి. ఇందులో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 10,289, ప్రైవేటు ఆసుపత్రుల్లో 18,704 నిర్వహించారు. సాధారణ ప్రసవాలకు సంబంధించి ప్రభుత్వాసుపత్రుల్లో 4,717 (46శాతం), ప్రైవేటులో కేవలం 2,466 (13శాతం) మాత్రమే జరిగాయి. సిజేరియన్లకు సంబంధించి ప్రభుత్వాసుపత్రుల్లో 5,605 (54శాతం), ప్రైవేటు ఆసుపత్రుల్లో 16,058 (87శాతం) నిర్వహించారు. సకల సదుపాయాలు, ఎంతో నిష్ణాతులైన వైద్యులు అందుబాటులో ఉండే ప్రైవేటు ఆసుపత్రుల్లో అధిక శాతం సాధారణ ప్రసవాలు జరగాల్సి ఉంది. కానీ, కాసుల కోసం సిజేరియన్లు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రైవేట్ ఆసుపత్రులకు వచ్చే గర్భిణులను, వారి సహాయకులను ముందుగానే వైద్యులు సిజేరియన్ కోసం మానసికంగా సిద్ధం చేస్తున్నారు. కడుపులో బిడ్డ అడ్డం తిరిగిందనో.. లేదా ఆపరేషన్ చేయకపోతే తల్లి, బిడ్డ ప్రాణాలకు ప్రమాదకరమనో...ఇలా భయపెడుతూ ఆపరేషన్ చేసి మరీ ప్రసవాలు కానిచ్చేస్తున్నారు. సాధారణ ప్రసవానికి కేవలం రూ. 15వేలు మాత్రమే వసూలు చేస్తే, అదే సిజేరియన్ చేస్తే రూ. 50వేల నుంచి రూ.80వేల వరకు రోగులకు ఖర్చవుతుంది. భయంతోనో, వైద్యునిపై నమ్మకంతోనో, అధిక శాతం ఇటువంటి ప్రసవాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. అలాగే, కొందరు తల్లిదండ్రులు ముందుగానే ముహూర్తాలు నిర్ణయించుకుని, ఆ సమయంలోనే ఆపరేషన్ చేయాలని వైద్యులపై ఒత్తిడి తెస్తున్నారు. దీంతో వైద్యులు సిజేరియన్ చేసి శిశువులను బయటకు తీస్తున్నారు. అదే విధంగా కొందరు ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆర్ఎంపీలు కమీషన్లకు ఆశ పడి గర్భిణులను ప్రైవేటు ఆసుపత్రులకు తీసుకువెళుతున్నారు. దీంతో ఎక్కువ ప్రసవాలు సిజేరియన్ పద్ధతిలోనే జరుగుతున్నాయి.ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకమేదీ?ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇంచుమించుగా సగానికి సగం ప్రసవాలు సాధారణంగానే జరుగుతున్నాయి. పేదలు, సామాన్యులు, అలాగే క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నవారు ప్రసవాల కోసం ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. అటువంటి కేసుల్లో కూడా సగం ప్రసవాలు సాధారణ పద్ధతిలోనే జరుగుతుండడం విశేషం. అయినా సరే అధిక శాతం ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. దీనికి ప్రభుత్వ ఆసుపత్రుల సేవలపై నమ్మకం లేకపోవడమే కారణం అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై అధికారులు దృష్టి సారించి, ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. గ్రామాలు, పట్టణాల్లో ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు నమోదు చేస్తున్న గర్భిణుల డేటాను జిల్లా కేంద్ర ఆసుపత్రి, సీహెచ్‌సీలు, జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి కార్యాలయాలతో అనుసంధానించి, అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి. సాధారణ ప్రసవాల గురించి, వైద్యులు అందించే సేవలపై ప్రజలకు పూర్తిగా తెలియజేసి, వారిలో నమ్మకం కలిగిస్తే, రానున్న రోజుల్లో ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుంది. ఈ దిశగా అధికారులు, నాయకులు, స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.తగ్గుతున్న ఆడపిల్లల జననాలు..జిల్లాలో గత ఏడాది ఆడపిల్లల జననాల సంఖ్య తక్కువగా నమోదైంది. 2024-25 సంవత్సరానికి గాను మగపిల్లలు 15,457 మంది, ఆడపిల్లలు 13,536 మంది జన్మించారు. అంటే ఆడ శిశువులు 1921 తక్కువగా ఉన్నాయి. సుమారు 9 శాతం తక్కువగా నమోదైంది. ఒక దశాబ్ద కాలంపాటు ఈ సంఖ్య ఇలాగే కొనసాగితే రానున్న తరానికి ఇబ్బందులు తప్పవు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఆడపిల్లల కోసం ప్రత్యేక పథకాలను ప్రకటిస్తూ ‘బేటీ బచావో...బేటీ పడావో’ అంటుంటే, జిల్లాలో మాత్రం ఆడశిశువుల జననాలు తగ్గుతుండడం ఆందోళన కలిగిస్తోంది. దీనికి గల కారణాలను అధికారులు విశ్లేషించాలని, స్కానింగ్ కేంద్రాల్లో ఏమైనా లింగనిర్ధారణ పరీక్షలు చేస్తున్నారా? అన్నది తనిఖీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## పది ఫలితాలలో మెరిసిన విద్యార్థులు

### కేజీబీవీ విద్యార్థులు విజయభేరి








**ఎమ్మిగనూరు, ఏప్రిల్ 23 (నవభూమి)**:నందవరం కేజీబీవీ స్కూల్ విద్యార్థులు 10వ తరగతి ఫలితాలలో ఉత్తమమైన ఫలితాలను సాధించి విజయబేరి మోగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శైలజ విలేకరులతో మాట్లాడారు. 10వ తరగతి ఫలితాలలో 35 మంది విద్యార్థులు పరీక్షలు రాయగ 30 మంది విద్యార్థులు పాస్ కావడం జరిగింది. 5 మంది విద్యార్థుల మాత్రమే ఫెయిల్ కావడం జరిగింది. 86/ శాతం ఉత్తీర్ణత సాధించడం చాలా గర్వించదగ్గ విషయమని చెప్పారు. ముగ్గురు విద్యార్థులు 500లకు పైగా మార్కుల సాధించి కేజీబీవీ స్కూలుకు మంచి పేరును సాధించి పెట్టారని తెలిపారు. ఓ. అమృత 530,వి.జెస్సి 512,జి.రహేళమ్మ 508 మార్కులనుసాధించారని చెప్పారు. మండలంలో 10వ తరగతిలో ఉత్తమమైన ఫలితాలను సాధించి కేజీబీవీ స్కూల్ సత్తా చాటామని ప్రిన్సిపల్ శైలజ అన్నారు.


## 2 కుటుంబాల్ని రెండు మనసుల్ని రెండు జీవితాల్ని ఒకటి చేసేదే వివాహం

### దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



**దెందులూరు ఏప్రిల్ 23 నవభూమి** :రెండు కుటుంబాల్ని రెండు మనసుల్ని రెండు జీవితాల్ని ఒకటి చేసేదే పెళ్లి అని అలాంటి పెళ్లి అనే వ్యవస్థ కుటుంబ వ్యవస్థ బలోపేతానికి అత్యంత కీలకమని ప్రతి ఒక్కరూ కుటుంబ వ్యవస్థ బలోపేతానికి కృషి చేయవలసిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని దెందులూరు శాసనసభ్యులు చింతామనేని ప్రభాకర్ అన్నారు. బుధవారం దెందులూరు మండలం పోతునూరు గ్రామంలో టెంపల్లి వారి వివాహ వేడుకల్లో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని నూతన దంపతులు కాబోతున్న టెంపల్లి అనిల్ దంపతులను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోతునూరు సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు బొడ్డేటి మోహన్ బాబు. మండల బీసీ సెల్ మండలం అధ్యక్షులు నున్న లక్ష్మణ్ బాబు లతో కలిసి ఆశీర్వదించారు.

## సీతారాముల విగ్రహాల ప్రతిష్ఠలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం ఏప్రిల్ 23 నవభూమి** :.సత్యసాయి జిల్లా,బత్తలపల్లి మండలం ఈదుల ముస్టర్ గ్రామం సీతారాముల లక్ష్మణ వినాయక విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈరోజు సత్య సాయి జిల్లాలోని, బత్తలపల్లి మండలం, ఈదుల ముష్టిరూ గ్రామం నందు శ్రీ సీతారాముల హనుమ, వినాయక విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ వాల్మీకి విగ్రహానికి పూలమాలలు సమర్పించారు, తరువాత గ్రామంలో ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, గజస్తంభం ఏర్పాటు, సీతారాముల విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. నన్ను ఈ ఆహ్వానం నకు పిలవడం ఆనందంగా ఉందని ఎంపీ తెలియజేశారు. గ్రామంలో అందరూ కలిసికట్టుగా ఉండి అనేక అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం వాల్మీకి డైరెక్టర్ శ్రీ ఈశ్వర్ గారు గారు, ప్రభుత్వ హాస్పిటల్ నెంబర్ శ్రీ నరసింహులు గారు, రైల్వే డిఆర్ఎం నెంబర్ శ్రీ శివప్రసాద్ గారు, శ్రీ సాంబ గారు, శ్రీ హేమంత్ గారు, శ్రీ గంటాపురం జగ్గు గారు, టిడిపి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్ధులు





**మాడుగుల ఏప్రిల్ 23 నవభూమి** :మాడుగుల : మండలం లోని పదో తరగతి ఫలితాల్లో విద్యార్దులు సత్తా చాటారు. మండలం లోని వీరనారాయణం గ్రామానికి చెందిన ఎల్లపు జస్వంత్ 600 మార్కులకు 584 మార్కులు పొంది మండలం లోని ప్రథమ స్థానం లో నిలిచినట్లు ఎంఈఓ బి. దేవుడమ్మ బుధవారం తెలిపారు.గాధిరాయి గ్రామానికి చెందిన అమ్మాయి 583 మార్కులు సాధించి ద్వితీయ స్థానం లో నిలిచింది.కేజే పురం గ్రామానికి చెందిన ఆడారి ఉష శ్రీ 581 మార్కులు సాధించి మండలానికి మూడవ స్థానం లో నిలిచిందని ఎంఈఓ తెలిపారు.

నవభూమి
www.navabhoomi.in
8 | విజయవాడ
గురువారం
24,ఏప్రిల్ 2025

# 5 కేజీల గంజాయి పట్టివేత

**పాతపట్నం-నవభూమి :** ఒడిశా నుంచి గంజాయిని కొను గోలు చేసి తీసుకువస్తూ మంగళవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అంత ర్రాష్ట్ర చెక్ పోస్టు వద్ద దువ్వ సాయిరెడ్డి అలి యాస్ సాయి పట్టుబడి నట్లు సీఐ వి.రామారావు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. ఒడిశా రాష్ట్రం ఉదయగిరి ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి నుంచి పర్లాకిమిడిలో రూ.12 వేలకు 5.662 కేజీల గంజాయిని కొనుగోలు చేసి నెల్లూరు జిల్లా సూళ్లూరు పేటకు చెందిన ఒక వ్యక్తికి విక్రయించేందుకు గాను తీసుకువస్తూ మధ్యాహ్నం 1.30 గంటలకు పట్టుబడ్డాడన్నారు. అరస వల్లి మిల్లుకూడలి రెడ్డిక వీధికి చెందిన దువ్వ సాయిసురేష్ రెడ్డి ఐటీఐ చదువుకొని కుటుంబ పోషణ నిమిత్తం చదువు మానేసి గార మండలం పొగాకువానిపేట గ్రామంలో వెల్డింగ్ పనులు చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో నెల్లూరు జిల్లా సూళ్లూరుపేటకి చెందిన ఒక వ్యక్తితో పరిచయం ఏర్ప డింది. అప్పటికే గంజాయి వ్యాపారంలో ఉన్న సదరు వ్యక్తి కమీషన్ ఆశ చూపి గంజాయి తరలింపులో సహకరించాలని కోరగా సాయి అంగీకరించాడు. గతంలోనూ రెండు పర్యాయాలు గంజాయి నెల్లూరుకు తరలించగా రూ.3 వేలు చొప్పున కమీషన్ కూడా ఇచ్చాడు. అయితే ఈ సారి ఎక్కువ మొత్తం లో తీసుకురావాలని కోరగా సాయి ఉదయగిరి ఏరియాకు చెందిన వ్యక్తిని సంప్రదించి



మంగళవారం మధ్యాహ్నం పర్లాకిమిడి బస్టాండ్ వద్ద సదరు వ్యక్తికి రూ.12 వేలు చెల్లించి మూడు మూటలుగా ఉన్న గంజాయి ప్యాకె ట్లను తీసుకుని పాతపట్నంలో బస్సు ఎక్కేందుకు నడుచు కుంటూ వస్తుం డగా ఆంధ్ర-ఒడిశా సరిహద్దులోని చెక్‌పోస్టు వద్ద పోలీసులకు పట్టుబడ్డాడు.

## అన్నదాతల అభ్యున్నతే లక్ష్యం

### రైతులకు అందుబాటులోకి ఎత్తిపోతల పథకాలు

### ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



**మార్టూరు, ఏప్రిల్ 23 (నవభూమి)** అన్నదాతల అభ్యున్నతి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ఐడీసీ అధికారులతో సమావేశ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోనే ప్రతి ఎత్తిపోతల పథకాన్ని రైతులకు వినియోగంలోకి తీసుకురావడమే తన ఉద్దేశం ఉన్నారు. ప్రతి రైతుకు సరైన సమయానికి నీరు అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రతి ఎత్తిపోతల పథకాన్ని రైతులు వినియోగించుకునేలా రైతుల సమన్వయంతో భాగస్వామ్యం కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. గత వైసిపి ప్రభుత్వం లో మూలన పడ్డ ఎత్తిపోతల పథకాలన్నీ రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రత్యేక చొరవ చూపుతున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి ఎత్తిపోతల పథకాల నిర్వహణ ప్రస్తుతం వివరించానని సీఎం సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. గ్రామాలలోని రైతులకు సాగునీటి సమస్యలు పరిష్కరించేలా ఎత్తిపోతల పథకాలను మరమ్మతులు చేసేందుకు ప్రణాళికలు చేస్తున్నామన్నారు.సాగర్ టైల్యాండ్ ఆయకట్టుకు నాలుగు నూతన పథకాలకు రూపకల్పన చేశామన్నారు.అలాగే ఈ పథకాలను పరిశీలించి కావలసిన నివేదికలు వాటి అంచనాలు త్వరితగతిన ఇవ్వాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆయా ఎత్తిపోతల పథకములు ద్వారా ఆయకట్టుకు ఆనుకుని ఉన్న చెరువులకు మరియు కుంటలకు నీటి సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి ఆదేశించారు.రైతుల అవసరాలు అనుగుణంగా నియోజకవర్గములో ఉన్న ఎత్తిపోతల పథకాలను పూర్తిస్థాయిలో అందుబాటులో తెచ్చేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు.నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు నీరు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాగ్యలక్ష్మి, విశ్రాంత ఇరిగేషన్ ఇంజనీర్ %వీ% వై సత్యనారాయణ, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపినాద్ లు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పొగాకు రైతుల్ని ఆదుకోవాలి

### సిపిఐ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వివి ప్రసాద్



**మేదరమెట్ల, ఏప్రిల్ 23 (నవభూమి)** పొగాకు రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వివి ప్రసాద్ బుధవారం కొరిశపాడు మండలం మేదరమెట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. రైతులు పండించిన పంటకు ఒకవైపు గిట్టుబాటు ధర లేక మరొకవైపు కొనే నాధుడే లేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది పొగాకు వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలని అన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు హనుమారెడ్డి మాట్లాడుతూ పొగాకు రైతుల పరిస్థితి ఎడారిలో నావల మారిందని అన్నారు. పొగాకు రైతులు బోర్డులు వద్ద నిరీక్షణ చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే దీనిని ఆసరాగా చేసుకోవడంతో రైతులు మరింత నష్టపోతున్నారని హనుమ రెడ్డి విమర్శించారు. ప్రభుత్వం పొగాకు రైతులకు న్యాయం చేయాలని కోరారు.

## మండలంలో టాపర్‌గా నిలిచిన నందవరం మోడల్ స్కూల్

### పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 84 శాతం ఉత్తీర్ణత

### విద్యాశాఖ అధికారులు ధనలక్ష్మి, జ్యోతి



**మర్రిపాడు, (నవభూమి):**పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మర్రిపాడు మండలంలో 84 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖాధికారులు జ్యోతి ధనలక్ష్మి ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు, ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు,ఇతర సిబ్బందికి వారు అభినందనలు తెలియజేశారు. మండలంలో మొత్తం 377 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 316 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాలలో నందవరం మోడల్ స్కూల్ విద్యార్థులు మండలంలో మొదటి ఐదు స్థానాలు దక్కించుకొని ప్రతిభ చూపారు.నందవరం మోడల్ స్కూల్ విద్యార్థులు లహరి 582 మార్కులతో ప్రథమ స్థానం,మహిత 581 మార్కులతో ద్వి తీయ స్థానం, రమ్య 580 మార్కులతో తృతీయ స్థానం,మనోహర్ 574 మార్కులతో,యశ్వంత్ 573 మార్కులతో సత్తా చాటారు.కదిరినాయుడు పల్లి ఉన్నత పాఠశాలకు చెందిన శృతి 571 మార్కులు,చిలకపాడు ఉన్నత పాఠశాలలు చెందిన అమృత 570 మార్కులు సాధించారు.బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాలలో 24కి 22 మంది,చిలకపాడు ఉన్నత పాఠశాలలో 18 కి 13 మంది,చుంచులూరు ఉన్నత పాఠశాలలో 29 కి 19 మంది,కంప సముద్రం ఉన్నత పాఠశాలలో 22 కి 21 మంది,కదిరినాయుడు పల్లి ఉన్నత పాఠశాలలో 17 కి 16 మంది,మర్రిపాడు ఉన్నత పాఠశాలలో 45 కి 30 మంది,నందవరం ఉన్నత పాఠశాలలో 39 కి 31 మంది,పోలిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో 26 కి 24 మంది,పొంగూరు ఉన్నత పాఠశాలలో 15 కి 13 మంది,టీ.ఎన్.పేట ఉన్నత పాఠశాలలో 29 కి 24 మంది,కేజీబీవీ మర్రిపాడు నందు 37 కి 35 మంది,నందవరం మోడల్ స్కూల్ నందు 76 కి 68 మంది ఉత్తీర్ణత సాధించారు.





# తరగతి గదుల బదిలీపై దుమారం



**మంత్రాలయం-నవభూమి :**రామచంద్ర నగర్‌లో ఉన్న ప్రాథమిక పాఠశాలలోని 3, 4, 5 తరగతి గదులను సంతమా ర్కెట్‌లో ఉన్న ప్రాథమిక పాఠశాలకు బదిలీ చేయడంపై మండల సర్వసభ్య సమావేశంలో దుమారం రేపింది. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గిరిజమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీవో రాధ, ఈవోఆర్‌డీ ప్ర?భావతిదేవి నిర్వహించారు. ఎంఈవో-1 మైనుద్దీనపై ఎంఈవో-2 రాఘవేంద్ర, సర్పంచ తెల్లబండ్ల భీమయ్య, మంత్రాలయం ఎంపీటీసీలు వెంకటేశశెట్టి, మేకల వెంకటేశ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎమ్మెల్యే, ఎంపీపీ, పాఠశాల పంచాయతీ తీర్మానాలు లేకుండా ఎలా తరగతులను చేర్పిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పాఠశాల తరగతులను బదిలీ చేస్తే ఎంఈవో దిష్టిబొమ్మను రాఘవేంద్ర సర్కిల్‌లో గ్రామంతా కలిసి దహనం చేస్తామని హెచ్చ రించారు. ఇందులో విద్య, వైద్యం, పశువైద్యం, గృహ నిర్మాణం, తాగునీరు, రెవెన్యూ ఉపాధి, సెల్ఫ్ హెల్త్ గ్రూప్స్, ఐసీడీఎస్, పంచా యతీరాజ్ రోడ్లు, పరిశుభ్రత విద్యుత వంటి అంశాలపై చర్చించారు. 12 గంటలకు ప్రారంభమైన మండల సర్వసభ్య సమావేశం గంటన్నర లోపే ముగించారు. తమ శాఖకు సంబంధించిన సమావేశాన్ని సభలో చర్చించి వెళ్లిపోవడంతో ఖాళీ కుర్చీలతోనే సమావేశం ముగించారు. మాధవరం ఎంపీటీసీ ఈరన్న మాట్లాడుతూ రెండేళ్లుగా ఎంపీటీసీలకు జీతాలు ఇవ్వడం లేదని, జీతాలివ్వకపోతే ఎంపీటీసీలంతా ధర్నా, నిరసన చేస్తామని తెలిపారు. వెంటనే జీతాలు మంజూరు చేయాలని కోరారు. పల్లె పండుగలో భాగంగా రూ.2.50 కోట్లతో వేసిన పంచాయతీరాజ్ రోడ్లుకు ఇంత వరకు బిల్లులు రాలేదని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. రెండో విడతగా రూ.1.30 కోట్లు రోడ్లకు మంజూరైందని ఏఈ మల్లయ్య తెలిపారు. ఎంపీపీ గిరిజమ్మ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా గ్రామాల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు అధికారులు దృష్టి సారించాలన్నారు. ఏ ఒక్క గ్రామానికి నీటి సరఫరాలో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. జడ్పీ నిధుల కింద రచ్చుమర్రికి రూ.8.50 లక్షలు, ఖగ్గల్లు రూ.8.50 లక్షలు, రచ్చుమర్రి సీసీ రోడ్లకు రూ.15 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. కొంతమంది అధికారులు సమావేశానికి హాజరు కాకపోవడం తో తూతూ మంత్రంగా తాము నివేదిక తెచ్చిన సమాచారాన్ని చదివి అధికారులు వెళ్లిపోవ డంతో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. వైస్ ఎంపీపీ రాఘవేంద్ర, వ్యవసాయ కమిటి చైర్మన సీవీ విశ్వనాథరెడ్డి, ఏఈలు మల్లయ్య, వెంకట్రాముడు, ఏపీవో భక్తవత్సల, ఏపీఎం రాజశేఖర్, సర్పంచులు ముకురన్న, ఎంపీటీసీలు రామాంజనేయులు, చిన్నన్న, గ్రామ కార్యదర్శులు వేణుగోపాల్, ఇస్రత బాషా, స్వామినాథన, మహేష్, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి అక్రమార్కులపై నామమాత్రపు చర్యలు



**ఒంగోలు-నవభూమి :**జిల్లాస్థాయిలో అత్యంత కీలకమైన డీఆర్సీ సమావేశం బుధవారం జరగనుంది. ఇన్‌చార్జ్ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధ్యక్షతన ఉదయం 11 గంటలకు ప్రకాశం భవన్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహిస్తున్న ఈ సమావే శానికి కీలక ప్రజాప్రతినిధులు అయిన ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు హాజరుకానున్నారు. ఆమే రకు వారందరికీ అధికారులు ఆహ్వానం పం పారు. అలాగే కార్పొరేషన్ చైర్మన్ల విషయంలో తర్జనభర్జన పడినప్పటికీ చివరకు వారికి కూడా సమాచారాన్ని పంపినట్లు తెలిసింది. ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడ్డాక డీఆర్సీ జరగడం ఇది రెండోసారి. ఇన్‌చార్జ్ మంత్రుల నియామకం గత అక్టోబరులో జరగ్గా తొలి సమావేశాన్ని నవంబరు 4న నిర్వహించారు. మళ్లీ మూడు నెలలకే తదుపరి సమావేశాన్ని ఏర్పాటు చేయాలనున్నప్పటికీ రకరకాల కారణాలతో జాప్యమైంది. చివరకు ఐదున్నర నెలల అనంతరం బుధవారం నిర్వహిస్తున్నారు. ఆయా అంశాలను పరిశీలిస్తే.. జిల్లాలో ఉపాధి హామీ పథకం పనులు ప్రస్తుతం వేగం పుంజుకుంటున్నాయి. రోజువారీ లక్షా 20వేల మంది కూలీలు పనులకు వస్తుండగా పంచ ప్రాధాన్యాలుగా గుర్తించి పనులు చేయిస్తున్నారు. మూడు నెలలుగా పనులు చేసిన కూలీలకు రూ.25కోట్లకుపైగా వేతనాలతోపాటు మెటీరియల్ కోటా కింద చేసిన పనులకు సంబంధించి సుమారు రూ.132 కోట్లు పెండింగ్ బిల్లులు ఉండటం ఇబ్బందికరంగా మారింది.విచారణపై చర్యలు ఏవీ?గత వైసీపీ ప్రభుత్వంలో జిల్లాలో ఉపాధి హామీ పథకంలో అడ్డగోలుగా అవినీతి జరిగిందన్న ఫిర్యాదుతో కలెక్టర్ విచారణకు ఆదేశించిన విషయం విదితమే. త్రిసభ్య కమిటీ విచారణ చేసి అప్పటి పీడీగా పనిచేసిన కె.శీనారెడ్డి అక్రమాలు, అవినీతికి పాల్పడినట్లు తేల్చింది. ఆ విచారణ కమిటీ నివేదిక ఇచ్చి రెండు మాసాలు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఇంతవరకు చర్యలు కరువయ్యాయి. ఇతర ఉద్యోగులు, సిబ్బందిపై కూడా జిల్లాస్థాయిలో నామమాత్రపు చర్యలు తీసుకోవడంపై విమర్శలు వస్తున్నాయి. ఆస్థాయిలో జరిగిన విచారణలోనే బాధ్యులపై చర్యలు సరిలేకపోవడంతో ప్రస్తుతం కూడా డ్వామా సిబ్బంది చాలాచోట్ల యథేచ్ఛగా అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారన్న ఫిర్యాదులు అధికంగా వస్తుండగా సోషల్ ఆడిట్, ప్రజావేదికలు తీరు అందుకు బలాన్ని ఇస్తున్నాయి.అధికమైన తాగునీటి ఇక్కట్లు జిల్లాలోని చాలా ప్రాంతాల్లో పల్లె, పట్టణం తేడాలేకుండా వందలాది గ్రామాల్లో ప్రత్యేకించి పశ్చిమప్రాంతంలో నీటికోసం ప్రజలు తల్లడిల్లుతున్నారు. ప్రస్తుతం ఎనిమిది మండలాల్లోని 67 గ్రామాల్లో నీటి సరఫరా జరుగుతుండగా అంతకు రెట్టింపు ప్రాంతాలలో తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఒంగోలు నగరంలో మూడు రోజులకు ఒకసారి అరకొరగా నీటి సరఫరా చేస్తుండగా పలు పట్టణాలలోనూ అవస్థలు తప్పడం లేదు.ఒక్కశాతం మించలేదు..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యతగా పీఎం సూర్యఘర్ ప?థకాన్ని తీసుకొచ్చాయి. నియోజకవర్గానికి 10వేల వంతున 80వేల సోలార్ యూనిట్లు ఏర్పాటు లక్ష్యం కాగా ఇప్పటి వరకు అందులో ఒక్కశాతం మించి చేయలేదు. దీనిపై ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించకపోవడం కూడా పథకం ముందుకు సాగకపోవడానికి కారణమైంది. గృహ నిర్మాణాల పరిస్థితి కూడా అలాగే ఉంది. ప్రస్తుత ప్రభుత్వం వచ్చాక పెండింగ్‌లో ఉన్న 21వేల ఇళ్ల నిర్మాణాలపై దృష్టిపెట్టినా పదిశాతం మించి జరుగుతున్న పరిస్థితి లేదు. ఇక అత్యంత ప్రధానమైన ప్రజావిజ్ఞప్తులను పరిష్కరించేందుకు బాగానే జరుగుతున్నట్లు ఉన్నా ప్రభుత్వ సర్వేలో జిల్లాలో ప్రజాభిప్రాయం ప్రతికూలంగా ఉంది.అధికార యంత్రాంగంపై తీవ్ర అసంతృప్తి అధికారుల తీరుపై ప్రజల్లో అసంతృప్తి ఎక్కువగా ఉంది. ఈ అంశాలపై క్షేత్రస్థాయి పరిస్థితులను ప్రజాప్రతినిధులు డీఆర్సీ సమావేశంలో చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇతర అంశాలను చూస్తే జిల్లాకు తలమానికమైన ఒంగోలు డెయిరీ పునరుద్ధరణ ప్రజల కోరిక కాగా ఆ దిశగా చర్యలు కరువయ్యాయి. సంస్థ ఆస్తులు అన్యాక్రాంతమయ్యే పరిస్థితి ఏర్పడింది. వెలిగొండపై ప్రభుత్వం సీరియస్‌గానే ఉన్నప్పటికీ ఆ స్థాయిలో నిధులు మంజూరు కాక ప్రతికూల పరిస్థితి ఉంది. ట్రిపుల్ ఐటీ, యూనివర్సిటీ నిర్మాణాలు, చదలవాడ పశు క్షేత్రం అభివృద్ధి అంశాలు ఎవరికీ పట్టడం లేదు. గత వైసీపీ ప్రభుత్వంలో సాగర్ కాలువలు, ఇతర నీటి వనరులపై చేసిన నిర్లక్ష్యంతో నీటిపారుదల ఇబ్బందిగా మారింది. ఈ అంశాలు అన్నింటిపైనా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. జిల్లాలో వివిధ శాఖల పనితీరు కూడా ఏమాత్రం మెరుగుపడకపోగా అధ్వానంగా మారాయి.

# కొనుగోళ్లు వేగవంతం.. నోబిడ్లు తగ్గింపు



**ఒంగోలు-నవభూమి :** మార్కెట్లో పొగాకు కొనుగోళ్లు వేగవంతంగా సాగేలా చూడటంతోపాటు రోజువారీ నోబిడ్ బేళ్లు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి పొగాకు బోర్డు అధికారులు, కంపెనీల బయ్యర్లకు సూచించారు. స్థానిక కర్నూల్ రోడ్డులోని పేర్నమిట్ట సమీపంలో ఉన్న ఒంగోలు-1 పొగాకు వేలం కేంద్రాన్ని ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే బీఎన్. విజయ్‌కుమార్‌తో కలిసి మంగళవారం మంత్రి స్వామి సందర్శించారు. కొనుగోళ్లను పరిశీలించడంతోపాటు లభిస్తున్న ధరలు, రోజువారీ వేలం వివరాలను రైతులు, బోర్డు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు ధరలు ఒక మోస్తరుగా ఉన్నప్పటికీ రోజువారీ నోబిడ్‌లు అధికంగా ఉండటంతో ఇబ్బందిపడుతున్నట్లు మంత్రి దృష్టికి తెచ్చారు. వేలం కూడా చాలా ఆలస్యంగా సాగుతుందన్నారు. కర్ణాటకలో వేలం ముగిసినా ఇంకా ఇక్కడ మార్కెట్ పుంజుకోలేదన్నారు. దీనివల్ల కొనుగోలు సమయం పెరిగి నష్టపోతున్నామన్నారు. గతేడాదితో పోల్చితే ఈసారి ఉత్పత్తి ఖర్చులు పెరిగిన నేపథ్యంలో ధరలు మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు చెప్పిన పలు అంశాలపై పొగాకు బోర్డు ఆర్ఎం లక్ష్మణరావు, ఇతర అధికారులను మంత్రి స్వామి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కర్ణాటకలో ఇటీవలే మార్కెట్ ముగిసిందని, ఇంకా కొంతమంది బయ్యర్లు మార్కెట్‌లోకి రావాల్సి ఉందని వారు తెలిపారు. మంచి గ్రేడ్ బేళ్లకు గరిష్ఠ ధర కిలోకు రూ.280 లభిస్తున్నదని చెప్పారు. కొందరు రైతులు గ్రేడింగ్ సరిగా చేయించకుండా బేళ్లు తీసుకురావడం, అలాగే ప్రస్తుతం వ్యాపారులు కొనుగోలు చేస్తున్న గ్రేడ్‌లకు బదులు లోగ్రేడ్లను తీసుకురావడం వల్ల నోబిడ్లు అధికంగా ఉంటున్నాయని వివరించారు. పొగాకు బోర్డు ఉన్నతాధికారులు ఈ అంశంపై దృష్టిసారించి తగు చర్యలు తీసుకొంటున్నారని తెలిపారు. దీంతో బోర్డు ఈడీ విశ్వశ్రీకి అక్కడి నుంచి మంత్రి ఫోన్ చేశారు. వేలంకేంద్రంలో రైతులు తన దృష్టికి తెచ్చిన అంశాలపై ఆమెతో మాట్టాడారు. రైతు ప్రతినిధులతో సమావేశం ఉందని, రెండు రోజుల్లో కంపెనీల వారితో కూడా సమావేశం ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోనున్నట్లు ఆ సందర్భంగా మంత్రికి ఈడీ వివరించారు.బయ్యర్లతో మాట్లాడిన మంత్రి, ఎమ్మెల్యే వేలం కేంద్రంలోని పలు కంపెనీల బయ్యర్లతో మంత్రి స్వామి, ఎమ్మెల్యే విజయ్‌కుమార్ మాట్లాడారు. రైతులకు అసంతృప్తి లేకుండా ధరలు ఇవ్వాలని సూచించారు. అనంతరం మీడియాతో వారు మాట్లాడుతూ వేలం వేగవంతం కాకపోవడం, నోబిడ్లు అధికంగా ఉండటం పట్ల రైతులలో అసంతృప్తి, ఆందోళన వ్యక్తమవుతున్నదన్నారు. ఆ విషయాన్ని బోర్డు అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి, తద్వారా కేంద్రం దృష్టికి కూడా రైతు సమస్యలు తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గతంలో పొగాకు మార్కెట్ సంక్షోభంలో పడి రైతులు నష్టపోయినప్పుడు టీడీపీ ప్రభుత్వం ఆదుకొన్న విషయం రైతులందరికీ తెలుసన్నారు. అలా అవసరమైతే మళ్లీ కూడా పొగాకు రైతు సంక్షేమం కోసం తమ ప్రభుత్వం ముందుకు వస్తుందన్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు రైతుల గురించి పట్టించుకోని వారు ఇప్పుడు వేలం కేంద్రాలకు వచ్చి హడావుడి చేయడం రాజకీయం కోసం తప్ప రైతుల కోసం కాదన్నారు. కాగా అధికంగా ఉత్పత్తి అయిన పంటపై అపరాధ రుసుం లేకుండా గత ఏడాది వలే చేసేందుకు ప్రభుత్వం తరఫున కేంద్రంతో మాట్లాడి రైతులకు ఉపశమనం కలిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## ఉగ్రదాడి.. పిరికిపందెల చర్య

### పహల్గామ్ ఘటనపై వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత



**అనంతపురం, ఏప్రిల్ 23 నవభూమి** :జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఇది పిరికి పందెల చర్యగా అభి వర్ణించారు. దాడిలో మం ˊణించిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. గాయపడ్డవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి క్షమించరాని క్రూరమైన చర్య అని పేర్కొన్నారు. దాడికి పాల్పడిన వారిని క్షమించరాదని, వారికి తగిన విధంగా బుద్ధి చెప్పాలన్నారు. పహల్గామ్‌లో ఉగ్రదాడి యావత్ దేశాన్ని కలిచివేసిందన్నారు. పహల్గామ్‌లో జరిగిన భయంకరమైన ఉగ్రవాద దాడి అమాయకుల ప్రాణాలను బలిగొందని, బాధితుల దృశ్యాలు ఎంతగానో కలిచివేస్తున్నాయని ఆవేదన చెందారు. ఈ ఘటనకు సంబంధించి బాధ్యులు తప్పకుండా భారీ మూల్యం చెల్లించుకుంటారన్నారు. ఇటువంటి సమయంలోనే మనమంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. బాధిత కుటుంబాలకు అందరూ అండగా నిలుద్దామని, గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిద్దామని పేర్కొన్నారు.

## కౌలు రైతుల పండించిన ప్రతి ధాన్యపు గింజను మద్దతు ధరలకు కొనుగోలు చేయాలి

### ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య



**బాపట్ల - నవభూమి :** రాష్ట్రంలో కౌలు రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం మద్దత్తు ధరలకు కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాపట్ల జిల్లాలో బుధవారం సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ సీపీఐ బృందంతో కలిసి జిల్లాలోని మూలపాలెం, నరసాయపాలెం, కంకటపాలెం పలు గ్రామాల్లో పర్యటించి కౌలురైతులు ధాన్యం అమ్ముకోవడంలో ఎదురవుతున్న సమస్యలు అడిగి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ ఈ- పంటలో నమోదు కానీ కౌలు రైతులు పండిరచిన పంటను రైతు సేవా కేంద్ర అధికారులు ధృవీకరించి మద్దతు ధరల ప్రకారం కొనుగోలు చేసి కౌలు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బాపట్ల జిల్లాలో 90 శాతం కౌలు రైతులే వరి సాగు చేపడుతున్నారని వీరందరికీ గుర్తింపు కార్డులు రాలేదన్నారు. దీంతో ఈ -పంటలో నమోదు చేసుకోలేకపోయారన్నారు. కౌలు గుర్తింపు కార్డులు వచ్చిన వారికి కూడా ఈ -పంట నమోదులో చేయడంలో లోపాలు జరిగినట్లు కౌలు రైతులు తెలిపారన్నారు. ఈ పంటలో నమోదు కాకపోవటం వల్ల ధాన్యం పండిరచిన రైతులు బయటి మార్కెట్లో తక్కువ రేటుకు అమ్ముకొని నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తపరుస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ఈ క్రాప్‌లో నమోదు కానీ కౌలురైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని దానికి సత్వరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాపట్ల జిల్లాలో ఖరీఫ్,లేట్ ఖరీఫ్, రబి సీజన్లో కలిపి 1,80,000 మెట్రిక్ టన్నులు దాన్యం దిగుబడులు వచ్చాయని ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్ర.

## పది ఫలితాల్లో సత్తా చాటిన గుండుగోలను శ్రీ విద్యాలయ స్కూల్ విద్యార్థులు



NAVAKOTLA GOWTHAM
584/600
HT: 2511110189



SANDAKA MOHAN SAI
588/600
HT: 2511110354

**భీమడోలు ,ఏప్రిల్ 23 నవభూమి** :పదవ తరగతి ఫలితాల్లో గుండుగొలను శ్రీ విద్యాలయ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయభేరి మోగించారని శ్రీ విద్యాలయ స్కూల్ ప్రిన్సిపల్ జి, సురేష్ అన్నారు. 2025 పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో శ్రీవిద్యలయ స్కూల్ నుండి 72 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా 550 పైబడి14 మందికి, 500 పైబడి 45 మంది, ఫస్ట్ క్లాస్ 68 మంది, సెకండ్ క్లాస్ 2 మంది, థర్డ్ క్లాస్1గా ఉత్తీర్ణత చెందారని శ్రీ విద్యాలయ ప్రిన్సిపల్ సురేష్ అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు, వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు వారికి విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులకు శ్రీ విద్యాలయ స్కూల్ తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. తమ స్కూల్లో విద్యను వ్యాపారంలా కాకుండా సేవాభావంతో అత్యంత టెక్నాలజీతో నాణ్యమైన ఉపాధ్యాయులతో విద్యార్థులకు క్రమశిక్షణతో బోధన అందిస్తూ ఎప్పటికీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూనే ఉంటుందని ప్రిన్సిపాల్ సురేష్ అన్నారు.



PATHURI HEMA NAGA HARSHITHA
580/600
HT: 2511110270



BALINA RAMCHARAN
589/600
HT: 2511110276

# నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తాం



బుట్టాయగూడెం-నవభూమి :పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పౌర సరఫరాల శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. బుట్టాయగూడెం మండలంలో మంగళ వారం ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పా ల్గొన్నారు. రూ.65 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రెయినేజి పనులను ప్రారంభించారు. రెడ్డిగణప వరం పంచాయతీ పల్లపూరు నిర్వాసిత కాలనీ లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు 35 వేల మంది నిర్వాసితులను బయట ప్రాంతాలకు తరలించడం జరిగిందన్నా రు. నిర్వాసితులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకా లు అందజేస్తామని, భూమిని ఇవ్వడం జరుగు తుందన్నారు. అర్హులైన పేదలకు త్వరలో కార్డు లు మంజూరు చేస్తామని తెలిపారు. ఏజెన్సీలో రోడ్లు, డ్రెయిన్లు మరమ్మతులకు, నిర్మాణాలకు రూ.27 కోట్లు ఇవ్వడం జరిగిందని మరో రూ.20 కోట్లు ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు, డీసీఎం పవన్‌కల్యాణ్ సుముఖంగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వం సత్యసాయి మంచినీటి పథకాన్ని ని ర్వీర్యం చేసిందని, కనీసం కార్మికులకు వేతనాలు కూడా ఇవ్వలేదని, పథకం పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్టీ నిర్వాసితుల కు అంత్యోదయ అన్న యోజన కార్డులను ఇచ్చి నెలకు 35 కేజీల బియ్యాన్ని ఉచితంగా ఇస్తామ న్నారు. ముందుగా 798 మందికి కార్డులు మం జూరుచేసి బియ్యాన్ని ఇస్తున్నట్లు మంత్రి తెలి పారు. నిర్వాసితుల కాలనీల్లో మౌలిక సదుపా యాలను కల్పిస్తామన్నారు.

## గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టాలి

### జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి



బాపట్ల-నవభూమి : బాపట్ల జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరి కట్టాలనిజిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా స్థాయిగంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి మాదకద్రవ్యాలను సరఫరాచేసే వారిపై పి.డి యాక్ట్ కేసులు పెట్టాలని ఆయన చెప్పారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ కాలేజీలు, ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలలో గంజాయి తీసుకునే వారి వివరాలను సేకరించా లని ఆయన అధికారులకు చెప్పారు. ప్రజల నుండి సమాచారం సేకరించి గంజాయి సరఫరా చేసే వారిని పట్టుకోవాలని ఆయన అధికారులు చెప్పారు. జిల్లాలో గంజాయి మాదక ద్రవ్యాలను సరఫరా చేసే వారిపై దాడులు నిర్వహించి వారికి అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. జిల్లాలో గంజాయి మాదక ద్రవ్యాల నియంత్రణకు గ్రామస్థాయిలో మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. గ్రామస్థాయిలో గంజాయి విని యోగించే వారి వివరాలను గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా స్వీకరించాలని ఆయన చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన గంజాయి మాదకద్రవ్యాల నియంత్రణకు1972 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఫిర్యాదులు చేయవచ్చునని ఆయన చెప్పారు. సమాచారంఅందించి న ప్రజల యొక్క వివరాలను ప్రభుత్వం గోప్యంగా ఉంచు తుందని ఆయన తెలియ జేశారు. జిల్లాలో ఉన్న 4 లక్షల కుటుంబాల ప్రజలకు గంజాయి డ్రగ్స్ నియంత్రణపై అవగాహన తెలియజేసే వాల్ పోస్టర్లు, కరపత్రాలు ప్రచురించి పంపిణీ చేయాలని ఆయన అధికారులు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ విఠలేశ్వర్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ, జిల్లా రవాణాశాఖ అధికారి పరంధామరెడ్డి, పోలీసుఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు రాజును పరామర్శించిన మాజీ మంత్రి, శాసనసభ్యులు పితాని సత్యనారాయణ



దెందులూరు ఏప్రిల్ 23 నవభూమి :ఆంధ్రజ్యోతి దినపత్రిక ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో చీఫ్ జీవీఎస్ఎన్ రాజు గారి తండ్రిగారు వృద్ధులు అయిన గొట్టిముక్కల సీతారామరాజు (వయస్సు 96) ఈ నెల 16న గుండెపోటుతో తుది శ్వాస విడిచారు.ఈ సందర్భంగా బుధవారం మాజీ,మంత్రివర్యులు , ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ ఏలూరులోని రాజుగారి నివాసానికి వెళ్లి సీతారామరాజు గారి చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రాజుగారికి ధైర్యం చెప్పారు. వృద్ధాప్యంలోనూ ఆయన ఆరోగ్యాన్ని గౌరవంగా నిలబెట్టుకున్నారు. కుటుంబానికి ఆయన ఒక ప్రేరణ" అంటూ సీతారామరాజు గారిని ప్రశంసించారు. రాజుగారి కుటుంబ సభ్యులతో కొంత సమయాన్ని గడిపిన పితాని గారు వారికి తగిన మద్దతు ఇచ్చేందుకు ఎల్లప్పుడు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. పితాని గారు పరామర్శ సందర్భంగా పలువురు స్థానిక నాయకులు, పాత్రికేయులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి వెంట కాసాని రమేష్ గౌడ్. తదితరులు ఉన్నారు.

## జల జీవన్ మిషన్ కింద రూ.25 లక్షలతో కొళాయి కనెక్షన్లు

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

బాపట్ల-నవభూమి : చిన్న కొత్త గొల్లపాలెం గ్రామంలో జల జీవన్ మిషన్ కింద రూ.25 లక్షలతో కొళాయి కనెక్షన్లు ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ఇచ్చిన హామీల అమలుపై జిల్లా అధికారులతో బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించడానికి జల జీవన్ మిషన్ కింద పనులు మంజూరు చేశామని కలెక్టర్ చెప్పారు. తద్వారా సురక్షితమైన తాగునీరు ఆ గ్రామ ప్రజలకు అందుతుందన్నారు. 9 కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్ల మంజూరు ప్రక్రియ వారంలో ముగుస్తుందన్నారు. గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి ఉపాధి హామీ పథకం కింద రూ. ఒక కోటి నిధులు మంజూరు చేశామన్నారు. డి ఎం ఎఫ్ కింద రహదారుల నిర్మాణానికి మరో రూ.3.15 కోట్లకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. ఎనిమిది మందికి బిసి కార్పొరేషన్ రుణాలు మంజూరు చేశామన్నారు. 249 ఇంకుడు గుంతల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఐదు మండలాలలో అంబేద్కర్ భవనాలకు స్థలం కేటాయింపులు జరిగాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బడి రూపురేఖలు మారే!



ఒంగోలు-నవభూమి :రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారిపోతున్నాయి. ప్రస్తుతం ఉన్న ఆరు రకాల స్కూళ్ల స్థానంలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఎనిమిది రకాలు అమలులోకి రానున్నాయి. కేంద్రప్రభుత్వం తెచ్చిన నూతన విద్యా విధానం ఎన్ఈపీకి అనుగుణంగా గత ప్రభుత్వం ఎనిమిది రకాల పాఠశాలలను తెస్తూ జీవో 117ను అమలు చేసింది. అయితే దాన్ని ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల హామీని నిలబెట్టుకుంటూ 117 జీవోను రద్దు చేసింది. ప్రత్యామ్నాయంగా ఐదు రకాలను ప్రతిపాదిస్తూ జనవరిలో ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు వచ్చిన వివిధ మార్పుల్లో తాజాగా ఎనిమిది రకాల బడులు వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమల్లోకి రానున్నాయి. కూటమి ప్రభుత్వం తొలుత ప్రకటించిన ఐదు రకాల పాఠశాలలకు అదనంగా ప్రాథమికోన్నత పాఠశాలలు, 1 నుంచి 10వ తరగతి వరకు హైస్కూళ్లు, హైస్కూల్ ప్లస్ (ఇంటర్మీడియట్) పాఠశాలలు చేరనున్నాయి. ఈ ఎనిమిది రకాల పాఠశాలలకు 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల డ్రైవ్ కూడా ప్రారంభమైంది.శాటిలైట్ ఫౌండేషనల్ స్కూల్ : ఈ పాఠశాలల్లో కేవలం పూర్వ ప్రా?థమిక విద్యను మాత్రమే బోధిస్తారు. వీటిని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. అంగన్‌వాడీ కేంద్రాలను ఇక నుంచి శాటిలైట్ ఫౌండేషనల్ స్కూళ్లుగా వ్యవహరిస్తారు.ఫౌండేషనల్ స్కూళ్లు: ఈ పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యతోపాటు 1, 2 తరగతుల విద్యార్థులకు బోధిస్తారు.బేసిక్ ప్రైమరీ స్కూలు: ఈ పాఠశాలల్లో పూర్వ ప్రా?థమిక విద్యతోపాటు 1 నుంచి 5 తరగతులకు బోధిస్తారు.మోడల్ ప్రైమరీ స్కూలు : కూటమి ప్రభుత్వ మానస పుత్రికలుగా మోడల్ ప్రైమరీ స్కూళ్లు ఆవిర్భవిస్తున్నాయి. వాటికి ఒక ప్రైమరీ స్కూలు హెచ్ఎం, స్కూలు అసిస్టెంటు, ఐదు ఎస్జీటీ పోస్టులు తరగతికి ఒకటి చొప్పున కేటాయిస్తున్నారు. ఈ పాఠశాలల్లో పూర్వ ప్రాథమికోన్నత విద్యతోపాటు 1 నుంచి 5 తరగతులు బోధిస్తారు.హైస్కూళ్లు(6-10) : హైస్కూళ్లలో 6 నుంచి 10 తరగతులకు మాత్రమే బోధిస్తారు. గతంలో విలీనం చేసిన 3,4,5 తరగతుల విద్యార్థులను మళ్లీ పాథమిక పాఠశాలలకు పంపుతారు. యుపీ స్కూళ్లను విద్యార్థులు ఎక్కువమంది ఉన్న వాటిని హైస్కూళ్లుగా అప్‌గ్రేడ్ చేస్తారు. తక్కువ విద్యార్థులు ఉన్న వాటిని ప్రా?థమిక పాఠశాలలుగా డౌన్‌గ్రేడ్ చేసి అక్కడి 6,7,8 తరగతుల విద్యార్థులను సమీపంలోని హైస్కూళ్లకు పంపుతారు.ప్రాథమికోన్నత పాఠశాలలు : ఈ స్కూళ్లలో 1 నుంచి 8 తరగతులు వరకు బోధిస్తారు. అయితే 1 నుంచి 5 తరగతులు, 6,7,8 తరగతులకు విద్యార్థుల సంఖ్య ప్రామాణికంగా సెకండరీ గ్రేడు టీచర్లను కేటాయిస్తున్నారు.హైస్కూళ్లు (1 నుంచి 10): హైస్కూళ్ల విషయంలో ప్రభుత్వం మనసు మార్చుకుంది. మొదట 3,4,5 తరగతులనే వెనక్కు పంపాలనుకున్న ప్రభుత్వం తాజాగా 1 నుంచి 10 తరగతులు కొనసాగించేందుకు నిర్ణయించింది. ఒకే ఆవరణలో అన్ని తరగతులు ఉంటే అక్కడి ఎలిమెంటరీ విద్యార్థులను కూడా హైస్కూళ్లలో చేర్చుకుంటారు. 1 నుంచి 5 తరగతుల విద్యార్థులు 60 మందికి మించితే ప్రత్యేకంగా ఒక ప్రైమరీ హెచ్ఎంను కేటాయించి కొత్త యూడైస్ కోడ్ ఇస్తారు. 60మందికిలోపు ఉంటే దాని బేసిక్ ప్రైమరీ స్కూలుగా అలాగే ఉంచి 1 నుంచి 10 తరగతుల బాధ్యతను హైస్కూలు హెచ్ఎం చూస్తారు. హైస్కూల్ ప్లస్ (ఇంటర్మీడియట్) : హైస్కూల్ ప్లస్‌లో ఇంటర్మీడియట్ తరగతులను ప్రస్తుతానికి నిర్వహిస్తున్నారు. వీటిల్లో మొదట బాలిక జూనియర్ కళాశాలలు కొనసాగుతాయి. ఆతర్వాత ప్రారంభమైన కోఎడ్యుకేషన్ కళాశాలలు విషయంలో ప్రభుత్వ నిర్ణయాన్ని తీసుకోవాల్సి ఉంది.

# ఇకపై చేరువగా రిజిస్ట్రేషన్ సేవలు

తిరుపతి-నవభూమి :భూముల రిజిస్ట్రేషన్లు సులభతరం చేసేలా ప్రభుత్వం చురుగ్గా చర్యలు తీసుకుంటోంది. రిజిస్ట్రార్ కార్యాలయాల్లో గంటల తరబడి వేచి చూసే విధానానికి స్వస్తి పలుకుతూ.. నేరుగా ప్రజలే రిజిస్ట్రేషన్ల కోసం సమయాన్ని నిర్ణయించుకునేలా వెసులుబాటు కల్పిస్తోంది. గత నెల 10వ తేదీన విజయవాడలోని కంకిపాడులో ప్రయోగాత్మకంగా స్లాట్ బుకింగ్ విధానానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నెల 4న రాష్ట్రంలోని 26 జిల్లా ప్రధాన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రారంభించింది. దశల వారీగా నెలాఖరులోగా రాష్ట్రంలోని అన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో 'స్లాట్ బుకింగ్' సాగాలని ప్రభుత్వం సంకల్పించింది. ఈ నెల 21, 26, 30వ తేదీలల్లో మూడు విడతలత్లో మొత్తం రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో స్లాట్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. జోన్-4లోని జిల్లాలో మొత్తం 15 రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో(ఫేజ్-3) ఈ నెల 30వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ సేవలు మొదలవుతాయి. గూడూరు, కోట, నాయుడుపేట, సూళ్ళూరుపేట, వెంకటగిరితో పాటు చిన్నగొట్టిగల్లు, చంద్రగిరి, పాకాల, పిచ్చాటూరు, రేణిగుంట, సత్యవేడు, శ్రీకాళహస్తి, తొట్టంబేడు, తిరుపతి రూరల్, పుత్తూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ సేవలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి.స్లాట్ బుకింగ్ ఇలా...పబ్లిక్ డేటా ఎంట్రీ (పీడీఈ) సిస్టమ్ ద్వారా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారిక వెబ్‌సైట్‌లో స్లాట్ బుకింగ్ ప్రారంభించవచ్చు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ముందస్తు అపాయింట్మెంట్‌కు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఎంపిక చేసుకున్న సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా స్లాట్ బుక్ చేసుకోవచ్చు. తమ వివరాలు నమోదు చేశాక డిజిటల్ క్యూ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (డీక్యూఎంఎస్) ద్వారా రిజిస్ట్రేషన్ కోసం టోకెన్ తీసుకోవచ్చు.



తర్వాత డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్, వివాహ రిజిస్ట్రేషన్ లాంటి అవసరమైన సేవలను ఎంపిక చేసుకోవచ్చు. స్లాట్ బుక్ చేసే ముందు రోజే ఆన్‌లైన్‌లో డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయడంతో పాటు ఫీజులు కూడా చెల్లించాలి. అనంతరం ఎనీవేర్ రిజిస్ట్రేషన్ ప్రాతిపదికన సిస్టమ్ ద్వారా అప్‌లోడ్ చేసి డాక్యుమెంట్లను రిజిస్ట్రేషన్ అధికారులు పరిశీలించి సక్రమంగా ఉంటే ఆమోదిస్తారు. లేదా తప్పులున్న దస్తావేజులను కారణాలు సూచిస్తూ తిరస్కరించే అవకాశం ఉంది. ఒకవేళ, డీక్యూఎంఎస్ రద్దు చేసుకోవాలనుకుంటే రూ.100, మార్పు చేసుకోవాలంటే రూ.200 చెల్లించాలి.ప్రయోజనాలు ఇవీ స్లాట్ బుకింగ్ వల్ల సమయం ఆదాతో పాటు కార్యాలయాల చుట్టూ తిరిగే వెతలు తగ్గుతాయి. నిర్ణీత సమయంలోనే కార్యాలయంలో హాజరు కావచ్చు. అనధికార కార్యాకలాపాలు, నకిలీ రిజిస్ట్రేషన్లు కూడా అరికట్టవచ్చు. ఇకపై సెలవు దినాల్లోనూ రిజిస్ట్రేషన్ సేవలు పొందవచ్చు. సమయం ఆదాతో పాటు దళారుల్లేని పారదర్శక సేవలను ప్రజలకు అందించాలన్నది ప్రభుత్వ సంకల్పం. అయితే, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో కీలకమైన పబ్లిక్ డేటా ఎంట్రీ (పీడీఈ) అనుభవజ్ఞులు, అవగాహన ఉన్న వారికే సాధ్యమయ్యే పని. సామాన్యులకు అంతగా అర్థమయ్యే విషయం కాదు. మరి ఆచరణకు వచ్చే సరికి ఈ సమస్యను ఎలా అధిగమించాల్సి ఉంటుందనేది చూడాలి.

### ఉగ్రదాడి మృతులకు

# సీఎం చంద్రబాబు సంతాపం

అమరావతి-నవభూమి : జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో నిన్న జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన ఏపీ తెలుగు సంఘం సభ్యులు జేఎస్ చంద్రమౌళి, మధుసూదన్‌లకి సీఎం చంద్రబాబు సంతాపం తెలిపారు. ఈ తీవ్ర దుఃఖ సమయంలో తమ ఆలోచనలు, ప్రార్థనలు వారి కుటుంబాలకు అండగా ఉన్నాయని, ఈ అపారమైన నష్టాన్ని తట్టుకునే శక్తిని వారు పొందాలని తాను ప్రార్థిస్తున్నానని సీఎం చంద్రబాబు అన్నారు. ఉగ్రవాద చర్యలు సమాజానికి మచ్చ అని సీఎం చంద్రబాబు చెప్పారు.ఉగ్రవాదం, హింస వారు ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకోవడం వల్ల ఏదీ సాధించలేరని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంఘీభావంగా నిలుస్తోందని తెలిపారు. ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వం మన దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు తీవ్రవాదంపై దృఢమైన, నిర్ణయాత్మక చర్యతో ప్రతిస్పందించడానికి తమ నిబద్ధతతో ఉన్నారని చెప్పారు. ఈ హేయమైన చర్యకు బాధ్యులైన వారిపై కఠినంగా వ్యవహరించాలని సీఎం చంద్రబాబు అన్నారు.చంద్రబాబు షెడ్యూల్ ఇదే..అమరావతి నుంచి హెలికాప్టర్‌లో ఇవాళ ఒంగోలుకు సీఎం చంద్రబాబు వెళ్లనున్నారు. టీడీపీ నేత వీరయ్య చౌదరి భౌతికకాయానికి సీఎం చంద్రబాబు నివాళులు అర్పించనున్నారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో నేరుగా గన్నవరానికి సీఎం చంద్రబాబు చేరుకోనున్నారు. ఆ తర్వాత గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో సీఎం చంద్రబాబు విశాఖపట్నం వెళ్లనున్నారు. ఈరోజు రాత్రి 10 గంటలకు చంద్రమౌళి మృతదేహం విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోనుంది. ఈరోజు రాత్రికి విశాఖపట్నంలోనే సీఎం చంద్రబాబు ఉండనున్నారు. చంద్రమౌళి మృతదేహం ఈ రాత్రికి విశాఖ చేరుకున్న తర్వాత సీఎం చంద్రబాబు నివాళులు అర్పించనున్నారు. రేపు ఉదయం చంద్రమౌళి అంత్యక్రియల్లో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. రేపు సాయంత్రం విశాఖపట్నం నుంచి అమరావతికి సీఎం చంద్రబాబు తిరిగి రానున్నారు.ఉగ్రదాడి తీవ్రంగా కలిచి వేసింది: మంత్రి నారాయణ జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రదాడి దారుణ సంఘటన అని, ఈ దాడి తీవ్రంగా కలిచి వేసిందని మంత్రి నారాయణ తెలిపారు. నెల్లూరు జిల్లా కావలికి చెందిన సోమిశెట్టి మధుసూధనరావు మృతి చాలా బాధకలిగించిందని అన్నారు. మధుసూదనరావు మృతి పట్ల తీవ్ర సంతాపం తెలిపారు. వారి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఉగ్రదాడిలో మృతులకు నివాళులు అర్పిస్తున్నామని మంత్రి నారాయణ అన్నారు.ఉగ్రదాడి అమానుషం: మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నెల్లూరు: జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రదాడి దారుణ సంఘటన అని, ఈ దాడి తీవ్రంగా కలిచివేస్తుందని ఏపీ దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. అమాయకుల ప్రాణాలు పొట్టన పెట్టుకోవడం అమానుషమని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల్లో నెల్లూరు జిల్లా కావలికి చెందిన సోమిశెట్టి మధుసూదనరావు ఉండటం చాలా బాధిస్తుందని అన్నారు. వారి కుటుంబానికి కూటమి ప్రభుత్వం, తామంతా అండగా ఉంటామని తెలిపారు. ఉగ్రదాడిలో మృతులకి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నివాళులు అర్పించారు.ఉగ్రదాడి తీవ్రంగా కలిచివేసింది: ఎంపీ వేమిరెడ్డినెల్లూరు: జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ట్రెక్కింగ్‌కి వెళ్లిన టూరిస్టులపై కాల్పులు జరిపి హతమార్చడం తీవ్రంగా కలిచివేసిందని చెప్పారు. ఉగ్రదాడి పిరికిపంద చర్య అని తెలిపారు. మృతుల కుటుంబాలకి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఉగ్రదాడి కుటుంబాలకు అండగా ఉంటాం: మంత్రి నిమ్మల రామానాయుడుపహాల్గం ఉగ్రదాడిలో మరణించిన చంద్రమౌళికి మంత్రి నిమ్మల రామానాయుడు నివాళులు అర్పించారు. చంద్రమౌళి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఉగ్రదాడిలో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.ఆ ఘటన తీవ్రంగా కలచివేసింది: ఎంపీ అప్పలనాయుడు కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన విశాఖపట్నం వాసి చంద్రమౌళి మరణించిన ఘటన తీవ్రంగా కలచివేసిందని విజయనగరం తెలుగుదేశం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. ఈ దుఃఖ సమయంలో బాధిత కుటుంబానికి సానుభూతిని తెలిపారు. ఈ ఘటన గురించి తెలియగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో సంప్రదింపులు జరిపారని గుర్తుచేశారు. సీఎం చంద్రబాబు నాయుడు సూచనల మేరకు, మన రాష్ట్ర ఎంపీలు, కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఘటనను నిరంతరం పర్యవేక్షిస్తున్నారని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు.

## కలిగిరిలో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్







ఉదయగిరి, (నవభూమి) :రైతులు తమకు సరైన గిట్టుబాటు ధర లేదంటూ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు బుధవారం వివరించారు. గతంలో క్వింటా పొగాకు ధర అధికంగా 33వేల రూపాయలు ఉండగా నేడు 28వేల రూపాయలు మాత్రమే ఉందంటూ తెలిపారు. గ్రేడ్ పొగాకు క్వింటా 20వేలు మాత్రమే ఉందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయగిరి నియోజకవర్గం లో కలిగిరి, వింజమూరు, కొండాపురం, జలదంకి, దుత్తలూరు ఐదు మండలాల్లో సుమారు 1500 మంది రైతులు పొగాకు పంట మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు.గిట్టుబాటు ధర లేకపోతే రైతులకు నష్టాలు వస్తాయంటూ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పొగాకు బోర్డు ఏఎస్ఓ మురళి పాండేతో ధరల స్థిరీకరణ గురించి మాట్లాడారు.పొగాకు ధరలు పెంపుదలకు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ దృష్టికి తీసుకెళ్లి ధర గిట్టుబాటు ధర కల్పించే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల పొగాకు రైతులు, నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.

## మాడుగులలో ప్రారంభమైన ఉచిత దంత వైద్య శిబిరం



మాడుగుల ఏప్రిల్ 23 నవభూమి :మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక గవరవీధి లో రామాలయం లో బుధవారం ఉచిత దంత వైద్య శిభిరం నిర్వహించారు.కేజే పురం భానోదయ డెవలప్మెంట్ అధ్యక్షుడు ఆర్ రాము కొండలరావు ఆధ్వర్యం లో , విశ్వ హిందూ పరిషత్ , మండల సేవా ప్రముఖ్ బొడ్డేటి గంగాధర్ రావు ప్రోత్సాహం తో సంగివలస అనిల్ నేరుకొండ సహకారం తో నిర్వహించిన ఏ వైద్య శిభిరాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పల రాజు ప్రారంభించారు.అధిక సంఖ్య లో హాజరై దంత సేవలు పొందారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెహల్గాంలో ఉగ్రవాదుల మారణ కాండను తీవ్రంగా ఖండిస్తున్నాం

### రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు

బాపట్ల - నవభూమి :జమ్మూ కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా పెహల్గాం లో నిన్న జరిగిన ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అన్నారు. ప్రశాంతంగా ఉన్న కాశ్మీరాన్ని అల్లకల్లోలం చేసి తద్వారా భారతదేశాన్ని విచ్ఛిన్నం చేయాలి అనే దురుద్దేశంతోనే ఉగ్రవాదులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర అభిప్రాయపడ్డారు. ఉగ్రవాదులకు గాని లేక విదేశీ శక్తులకు గానీ దమ్ము ధైర్యం ఉంటే, భారతదేశ హీరోలు అయినటువంటి సైనికులతో పోటీ పడి నిరూపించుకోవాలి తప్పితే ఇలాంటి పిరికిపందుల చర్యలు చేయటం వలన ఒరిగేది ఏమి లేదు అని తెలియ జేశారు. అమాయకులైన భారతీయులను ఉగ్రదాడిలో పొట్టన బెట్టుకోవటం చాలా బాధాకరం అని తెలియ జేశారు. కొత్తగా పెళ్లి చేసుకొని, విహార యాత్రకు వెళ్ళిన నావల్ అధికారి వినయ్ నర్వాల్ ను సైతం హతమార్చడం క్షమించరాని నేరం అని కన్నెర్ర జేశారు. నెల్లూరు జిల్లా కావలి కి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ ఒంట్లో నలభై రెండు బుల్లెట్లు దిగే విధంగా నిరాయుధుల పై పాశవికంగా కాల్పులు జరపటం అత్యంత శోచనీయం అని సోకతప్త హృదయంతో తెలిపారు. ఉగ్రవాదుల మారణ కాండలో అసువులు బాసిన 26 మంది భారతీయులకు జోహార్లు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ప్రతి భారతీయునీ రక్షణ బాధ్యతను తమ కర్తవ్యంగా భావించే భారతీయ సైనికులు పహాల్గాం లో 26 మందిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి పొట్టన బెట్టుకున్న ఉగ్రవాదులను మట్టు బెడతారూ అనటంలో సందేహమే లేదు అని రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, సీనియర్ మాజీ సైనికులు సి హెచ్ వి కృష్ణ రావు మరియు రుక్మధర రావులు పాల్గొన్నారు.

